గ్రేడ్-1 కార్యదర్శులకు
శుభవార్త

- డిప్యూటీ ఎంపీడీఓలుగా పలువురికి ఉద్యోగోన్నతి

(7లో..)

నేడు పరిష్కార వేదిక

అనంతపురం కలెక్టరేట్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఆనంద్ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కార్యక్రమం ఉంటుందన్నారు. జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



కొండల్లో వేసిన బోర్లు



కొరివిపల్లి కొండ ప్రాంతంలో రైతులు సాగు చేసిన చీనీ తోటలు

కొండ పొలం

కిలోమీటర్ల దూరం నుంచి పైపులైన్ ఏర్పాటు

- అధిక దిగుబడులు సాధిస్తున్న రైతులు
- ఆదర్శంగా నిలుస్తున్న మూడు గ్రామాల అన్నదాతలు

శింగనమల మండలంలో కొండప్రాంతంలో చీనీ సాగు

శింగనమల, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): రైతు సంకల్పం ముందు కొండలైన, అడవులైనా చిన్న బోవాల్సిందే. నాగలితో కొండ్ర వేస్తే బంజరు భూముల్లో సైతం బంగారు పంటలు పండాల్సిందే. ప్రకృతి ప్రకోపానికి వెరవక, కాయ కష్టాన్ని నమ్ముకుని పంటలు పండిస్తూ జీవనం సాగిస్తున్నారు. సుదూర ప్రాంతాల నుంచి సైతం నీటిని తరలిస్తూ, పంటలకు ప్రాణం పోసి అపర భగీరథులుగా నిలుస్తున్నారు. ఇలాంటి కోవకు చెందిన వారే శింగమల మండలంలోని జూలాకాల్వ, కొరివిపల్లి, అలంకరాయునిపేట గ్రామ రైతులు. వీరు కొండ ప్రాంతాల్లో వివిధ రకాల ఉద్యాన పంటలు సాగు చేస్తూ అధిక దిగుబడులు సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ గ్రామాల పరిధిలో ఉన్న ఎర్ర నేలలు ఉద్యాన పంటల సాగుకు అనుకూలం. దీంతో రైతులు చీనీ, దానిమ్మ పంటలు సాగు చేస్తున్నారు. గత 20 ఏళ్లుగా గ్రామాలకు సమీపంలోని వంక ప్రాంతాల్లో బోరుబావులు తవ్వుకుని, పైపులైన్‌ల ద్వారా కొండ ప్రాంతాల్లో సాగు చేసిన తమ పంటలకు నీటిని తరలిస్తున్నారు. కొందరు కొండ దిగువభాగంలోనే బోరుబావులు తవ్వుకుని పంటలకు నీటి తడులు ఇస్తున్నారు. సాగు చేసిన పంటలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ అధిక దిగుబడులు సాధిస్తున్నారు.



ఆరు కిలోమీటర్ల పైపులైన్

మాకున్న నాలుగు ఎకరాల భూమిలో 20ఏళ్లుగా చీనీ సాగు చేస్తున్నాం. మా తోటల వద్ద నీరు తగ్గిపోవడంతో పదేళ్ల కిందట వంకలో బోరుబావి తవ్వించాం. అప్పట్లోనే ఆరు కిలోమీటర్లకు పైగా దూరం వున్న మాతోట వద్దకు రూ.1.5 లక్షలు ఖర్చు చేసి పైప్‌లైన్ వేశాం. అప్పటి నుంచి చీనీ తోటలను కాపాడుకుంటున్నాం. ఇప్పుడు బోరుబావుల్లో నీరు తగ్గింది. భవిష్యత్తులో సమస్య అవుతుందేమోననే భయం ఉంది. - రత్నమయ్య, రైతు, కొరివిపల్లి

రాయితీపై ఎరువులు ఇవ్వాలి



మాకు ఏడెకరాల చీనీ తోట ఉంది. మా మామ కాలంలో తోటలోని బోర్ల లో నీరు రాకపోవడంతో వంకలో బోరు బావులు తవ్వించారు. లక్షలు ఖర్చు చేసి తోట వద్దకు పైపులైన్లు చేసుకున్నాం. ఉద్యాన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో దిగుబడి బాగున్నా, ఆశించిన లాభాలు రావడం లేదు. ప్రభుత్వం మందులు, ఎరువులు రాయితీలతో ఇస్తే రైతులకు కొంత ఉపయోగం ఉంటుంది.

- సుధారాణి, మహిళారైతు, కొరివిపల్లి

500 అడుగుల్లో బోర్లు...



మేము 20 ఏళ్ల నుంచి చీనీ తోటలు సాగు చేస్తున్నాం. వంక నుంచి రూ.2లక్షలు వరకు ఖర్చు చేసి తోట వద్దకు పైపులైన్ ఏర్పాటు చేసుకున్నాం. పంటలు బాగా పండుతున్నాయి. వంక వద్ద ఉన్న బోరు బావిలో నీరు తగ్గిపోవడంతో ఇటీవలన మా తోట వద్దే 500 అడుగుల లోతు బోరుబావిని తవ్వించాం. కొద్దిగా నీరు వస్తోంది. నీటి కొరతతో భవిష్యత్తులో చీనీ తోటల సాగు ప్రశ్నార్థకంగా మారుతుంది.

- రైతు ఓబిలేసు, కొరివిపల్లి

చీనీకి గిట్టుబాటు ధర కల్పించాలి



మా ప్రాంతంలో పండ్ల తోటల సాగు ఎక్కువ. చాలా మంది రైతులు రూ.లక్షలు ఖర్చు చేసి నీటిని కొండ ప్రాంతాలకు తీసుకెళ్లి చీనీ తోటలు సాగు చేస్తున్నారు. అయితే దిగుబడి వచ్చే సమయంలో ధర తగ్గిపోతోంది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం చీనీకి గిట్టుబాటు ధర కల్పించాలి.

- ఓబుళపతి, మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు

రైతులకు సమాచారం ఇస్తున్నాం



ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీల గురించి పండ్లతోటల రైతులకు ముందుగానే సమాచారం ఇస్తున్నాం. ఫాంపాండ్లు, వివిధ రకాల రసాయన మందులు, ఎరువులకు లభించే రాయితీల గురించి చెబుతున్నాం. రైతులు వీటిని వినియోగించుకుని లబ్ధి పొందాలి.

-శైలజాకుమారి, హెచ్ఓ శింగనమల

ఉరవకొండలో పవన విద్యుత్ ప్రాజెక్టు

- రూ.2వేల కోట్ల పెట్టుబడి
- కోనాపురం వద్ద విండ్ వెలాసిటీ టవర్

ఉరవకొండ, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): నియోజక వర్గ పరిధిలో 250 మెగా వాట్ల సామర్థ్యంతో పవనవిద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు సెరెంటికా రెన్యూవబుల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ముందుకు వచ్చింది. ఇందుకు సంబంధించిన అనుమతులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. పునరుత్పాదక ఇంధన హబ్‌గా మార్చాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగానే ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలు రూపొందించి, కంపెనీలను ఆకర్షిస్తోంది. 5 మెగావాట్ల సామర్థ్యం ఉన్న 50 గాలి మరలను ఏర్పాటు చేసి గ్రిడ్‌కు అనుసంధానం చేస్తారు. ఇప్పటికే ఉరవకొండ ప్రాంతంలో పలు కంపెనీలు పవన విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాయి. రూ.2వేల కోట్ల పెట్టుబడితో ప్రాజెక్టుకు అంచనా వేస్తున్నారు. ఉరవకొండ మండలంలోని చిన్నముష్టూరు, రాచర్ల, పెన్నహోబిలం, రాకెట్ల, షేక్షానుపల్లి, ఆమిద్యాల, వజ్రకరూరు మండలంలోని వీసీ ప్యాపిలి, జరుట్ల రాంపురం, కూడేరు మండలంలోని ఉదిరిపికొండ, కొర్రకోడు, మరుట్లలో పవన విద్యుత్ ఉత్పత్తికి గాలిమరలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. ఇప్పటికే జల్లిపల్లి వద్ద విండ్ వెలాసిటీని గుర్తించే టవర్‌ను ఏర్పాటు చేశారు. ఆ టవర్‌లో ఉన్న ఫ్యాన్‌ల ద్వారా మూడు స్టేజీల్లో రీడింగ్ తీసి ఎక్కడక్కడ గాలిమరలు ఏర్పాటు చేయాలన్న అంచనాకు వస్తారు. కోనాపురం సమీపంలో కూడా విండ్ వెలాసిటీని గుర్తించే టవర్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అందుకు గానూ భూమిని సేకరించే పనిలో పవన విద్యుత్ కంపెనీ నిమగ్నమైంది.



జల్లిపల్లి వద్ద ఏర్పాటు చేసిన వెలాసిటీ టవర్

అత్యవసర వేళ ఆక్రందనలు..!

- మూడు గంటలు నిరీక్షిస్తేనే అత్యసవర వైద్యం
- డాక్టర్ల కోసం రోగుల పడిగాపులు
- బాధ్యత మరచిన పెద్ద డాక్టర్లు
- పనిచేయని వైద్య పరికరాలు
- విరిగిపోయిన వీల్‌చైర్లు..
- దిష్టిబొమ్మల్లా లిఫ్టులు
- జిల్లా ప్రభుత్వ సర్వజన వైద్యశాల దుస్థితి



వైద్య కోసం స్ట్రెచర్లపైనే వృద్ధులు

అనంతపురం వైద్యం, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అత్యవసర వేళ ఆక్రందనలు మిన్నంటుతున్నాయి. అత్యవసర వైద్యమైనా.. ప్రాణాలు పోతున్నా... కనీసం మూడు గంటలు వేచి ఉంటేనే వైద్యం అన్న తరహాలో అక్కడ వైద్యసేవలు సాగుతున్నాయి. నానా కష్టాలుపడి ఓపీ చీటీ తీసుకున్నా.. పెద్ద డాక్టర్ల కోసం మరో గంట వేచి చూడాల్సిందే. అంతలోపు ప్రాణాలు గాల్లో దీపాల్లా (మిగతా 7లో..)



పంచాయతీ కార్యదర్శులకు పండుగ

- ఉద్యోగోన్నతులపై ఎమ్మెల్యే సునీత హర్షం
- సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు క్షీరాభిషేకం



సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే, కార్యదర్శులు

అనంతపురం క్రైం/అనంతపురం రూరల్, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): ఉద్యోగోన్నతుల కోసం రెండు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న పంచాయతీ కార్యదర్శులకు కూటమి ప్రభుత్వం నిర్ణయం పండుగను తెచ్చిపెట్టిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. అనంతపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాప్తాడు పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు.. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్రపటాలకు సోమవారం క్షీరాభిషేకం చేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచీ గ్రామాల అభివృద్ధికి ఎంతగానో పనిచేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వంతోనే సంస్కరణలు సాధ్యమన్నారు. ఉద్యోగుల పక్షాన ప్రభుత్వం ఎప్పుడూ ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని ఆమె సూచించారు.

చిన్నారుల భవితకు బాటలు

- సమగ్రశిక్ష ద్వారా ఉచిత వైద్యం, పరికరాలు
- ప్రత్యేక అవసరాల పిల్లలకు వరం.. భవిత కేంద్రాలు
- ఏడు ఆటిజం స్కూళ్లు మంజూరు

(7లో...)



సమగ్రశిక్ష మెడికల్ క్యాంపునకు వచ్చిన ప్రత్యేక అవసరాల పిల్లలు, తల్లిదండ్రులు

ఏఆర్ కానిస్టేబుల్ దంపతుల
ఆరోపణలు అవాస్తవం

- ఇద్దరు కానిస్టేబుళ్ల కుటుంబాల మధ్యే ఘర్షణ
- ఎమ్మెల్యే సురేంద్రబాబు కుటుంబ సభ్యుల ప్రమేయం లేదు
- దాడి చేసుకున్న ఇరువర్గాలపై కేసులు: అనంతపురం డీఎస్పీ

అనంతపురం, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): రెండు కుటుంబాల మధ్య తలెత్తిన ఘర్షణ నేపథ్యంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అల్లుళ్లు, అనుచరులు దాడి చేశారని ఏఆర్ కానిస్టేబుల్ హరినాథ్, ఆయన భార్య సుజాత చేసిన ఆరోపణలు అవాస్తవమని అనంతపురం డీఎస్పీ శ్రీనివాసరావు స్పష్టం చేశారు. అనంతపురం నాలుగో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో రెండ్రోజుల క్రితం కేవలం రెండు కుటుంబాల మధ్య చిన్నపిల్లల విషయమై తలెత్తిన వివాదమని తెలిపారు. ఇందులో ఏఆర్ కానిస్టేబుల్ దంపతులు ఆరోపించిన విధంగా రాజకీయాలకు తావు లేదన్నారు. రెండు కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణ నేపథ్యంలో ఇరు వర్గాలపై కేసులు నమోదు చేశామన్నారు. ఆదివారం అనంతపురం నగరంలోని నాలుగో పట్టణ పోలీసు స్టేషన్‌లో మీడియా సమావేశంలో డీఎస్పీ వివరాలు వెల్లడించారు. అనంతపురంలోని ఎలైట్ అపార్ట్‌మెంట్ కింది ఫ్లోర్‌లో ఏఆర్ కానిస్టేబుల్ భువన్ చక్రవర్తి, ఫస్ట్ ఫ్లోర్‌లో మరో ఏఆర్ కానిస్టేబుల్ హరినాథ్ కుటుంబాలు ఉంటున్నాయి. కొంతకాలం ఈ రెండు కుటుంబాలు కలిసిమెలిసి బాగానే ఉన్నాయి. రెండు నెలల క్రితం హరినాథ్ పిల్లలు క్రికెట్ ఆడుతుండగా... బాల్ వెళ్లి భువన్ చక్రవర్తి కొత్తగా తెచ్చుకున్న కారుకు తగిలింది. దీంతో భువన్ చక్రవర్తి కుటుంబ సభ్యులు.. ఇక్కడ క్రికెట్ ఆడొద్దండి.. వాహనాలున్నాయి కదా.. డ్యామేజీ అవుతాయ్ అని హరినాథ్ పిల్లలకు చెప్పారు. అయినా ఆ పిల్లలు పెడచెవిన పెట్టారు. వారిని హరినాథ్ వెనకేసుకొచ్చారు. దీంతో ఆ రెండు కుటుంబాల మధ్య వివాదం తలెత్తింది. ఇదే క్రమంలో ఈనెల 10వ తేదీన హరినాథ్ కుమారుడు, అతడి సంబంధీకుడు ప్రభాకర్ క్రికెట్ ఆడుతుండగా.. భువన్ చక్రవర్తి భార్య కల్యాణి వచ్చి ఇక్కడ ఆడకూడదంటూ అభ్యంతరం చెప్పారు. ఈ సందర్భంగా ఇరు కుటుంబాల్లోని మహిళలు వాగ్వాదం చేసుకోవడంతో పాటు నెట్టుకున్నారు. ఎలైట్ అపార్ట్‌మెంట్ వద్ద రెండు కుటుంబాలు ఘర్షణ పడుతున్నాయని నాలుగో పట్టణ పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు అక్కడికి వెళ్లి ఇరువర్గాలను మందలించారు. ఆ తర్వాతి రోజు కూడా హరినాథ్ భార్య సుజాత, భువన్ చక్రవర్తి భార్య కల్యాణి మరోసారి సిగపట్లు పట్టారు. ఒకరినొకరు కొట్టుకున్నారు. ఈ నేపథ్యంలో ఇరు కుటుంబాల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసులు నమోదు చేశారు. ఇందులో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అల్లుళ్లు, వారి అనుచరుల ప్రమేయమే లేదని డీఎస్పీ స్పష్టం చేశారు. ఏఆర్ కానిస్టేబుల్ హరినాథ్, ఆయన భార్య సుజాత రాజకీయ నాయకుల పేర్లు చెప్పి వారిపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు.



మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసరావు

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
CUB TRUST AND EXCELLENCE SINCE 1904
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు: నం.1) M/s శ్రీ భ్రమరాంభ ఆయిల్ ట్రేడర్స్, డి.నం.20/30, గాంధీ బజార్, ఓల్డ్ టౌన్ అనంతపురం-515001. నం.2) శ్రీ డి. గిరిధర గుప్త తండ్రి స్వర్గీయ డి. కృష్ణమూర్తి, డి.నం.20/30, గాంధీ బజార్, అనంతపురం-515001. నం.3) శ్రీమతి డి. సుశీల దేవి భర్త శ్రీ డి. గిరిధర గుప్త, డి.నం.20/30, గాంధీ బజార్, అనంతపురం-515001 వారి నుండి 08.05.2025 నుండి చార్జ్ చేయబడే తదుపరి వడ్డీ మరియు బ్యాంకుకు ఇతర బకాయి, ఇతర ఖర్చులతో కలుపుకొని 07.05.2025 నాటికి మొత్తము రూ.55,12,623/- (రూపాయలు యాభై ఐదు లక్షల పన్నెండు వేల ఆరు వందల ఇరవై మూడు మాత్రమే) రాబట్టుకొనుటకు SARFAESI చట్టం 2002 క్రింద సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(6) & 9 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంకుకు తనఖా పెట్టబడిన స్థిరాస్తి
షెడ్యూలు-A : (శ్రీ డి. గిరిధర గుప్తా తండ్రి స్వర్గీయ డి. కృష్ణమూర్తికి చెందిన ఆస్తి)
అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు బుక్కరాయ సముద్రం గ్రామ పొలం మరియు గ్రామ పంచాయతీ ఏరియాలోని ఆస్తి మరియు ఆస్తి వివరాలు దిగువ ఇవ్వబడినవి: Babu, ప్రభుత్వ, మెట్ట, సర్వే నం.712/3 & 702/1, విస్తీర్ణం: ఎ.1.25 పైకి, 1.20, పైకి, విస్తీర్ణం: ఎ.1.22, 0.30, 1.52, పైకి, విస్తీర్ణం: ఎ.0.07 3/4, ప్లాట్ నం.1ఎ, విస్తీర్ణం: A.c.H.S.: 0.031. సరిహద్దులు: తూర్పు: సర్వే నం.703లోని భూమి, పశ్చిమం: ప్లాట్ నం.1&2, ఉత్తరం: సర్వే నం.712/2 లోని భూమి, దక్షిణం: సర్వే నం.702/2 లోని భూమి.

రిజర్వు ధర: రూ. 20,00,000/-
(రూపాయలు ఇరవై లక్షలు మాత్రమే)

రీ-వేలం వివరాలు

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
06-11-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, అనంతపురం శాఖ, 15/703, కమలానగర్, శ్రీకంఠం సర్కిల్, జాన్స బరన్ మార్ట్ ఎదురుగా, అనంతపూర్, ఆంధ్రప్రదేశ్-515001. టెలిఫోన్ నం. 08554-279777, సెల్ నం. 9396643830

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, అనంతపురం శాఖ, 15/703, కమలానగర్, శ్రీకంఠం సర్కిల్, జాన్స బరన్ మార్ట్ ఎదురుగా, అనంతపురం, ఆంధ్రప్రదేశ్-515001 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్/పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీలు ఎన్వలప్‌లో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు [illegible]

ప్రదేశం : కుంబకోణం, తేది : 10.10.2025 అధీకృత అధికారి
నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287. టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్: 0435-2431746, వెబ్‌సైట్: www.cityunionbank.com

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
CUB TRUST AND EXCELLENCE SINCE 1904
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు: నం.1) మెసర్స్ వరలక్ష్మమ్మ పవర్‌లూమ్స్, ఎస్.నం.31-1, డి.నం.1-70-2, సాయినగర్ ఎదురుగా, సోమందేపల్లి, అనంతపూర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 515122; నం.2) మెసర్స్ శ్రీ వెంకటేశ్వర సిల్క్ హౌస్, 1-70-2, బెంగళూరు రోడ్డు, సాయినగర్ ఎదురుగా, సోమందేపల్లి, అనంతపూర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 515122; నం.3) శ్రీమతి డి. వరలక్ష్మమ్మ భర్త డి. వెంకటేశులు, డి.నం.1-633, ధనలక్ష్మి రోడ్డు, సోమందేపల్లి, అనంతపూర్, ఆంధ్రప్రదేశ్ - 515122; నం.4) శ్రీ డి. వెంకటేశులు తండ్రి స్వర్గీయ డి. జూటురప్ప, డి.నం.1-633, ధనలక్ష్మి రోడ్డు, సోమందేపల్లి, అనంతపూర్, ఆంధ్రప్రదేశ్ - 515122; నం.5) శ్రీ డి. అశోక్ కుమార్, తండ్రి డి. వెంకటేశులు, డి.నం.1-633, ధనలక్ష్మి రోడ్డు, సోమందేపల్లి, అనంతపూర్, ఆంధ్రప్రదేశ్ - 515122; నం.6) శ్రీ డి. మారుతి కుమార్ తండ్రి డి. వెంకటేశులు, డి.నం.1-633, ధనలక్ష్మి రోడ్డు, సోమందేపల్లి, అనంతపూర్, ఆంధ్రప్రదేశ్ - 515122 ద్వారా బ్యాంక్‌కు రావలసిన 12-08-2025 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, ఏమేని ఇతర బకాయితో కలిపి 11-08-2025 నాటికి రూ.17,47,71,442/- (రూపాయలు పదిహేడు కోట్ల నలభై ఏడు లక్షల డెబ్బై ఒక్క వేల నాలుగు వందల నలభై రెండు మాత్రమే) లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి/ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు- సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంక్‌కు తనఖా పెట్టిన స్థిరాస్తులు

షెడ్యూల్-ఎ: (శ్రీ డి. వెంకటేశులు తండ్రి స్వర్గీయ డి. జూటురప్పకు చెందిన ఆస్తి)
అనంతపూర్ రిజిస్ట్రేషన్ జిల్లా, పెనుకొండ సబ్‌రిజిస్ట్రేషన్ జిల్లా, సోమందేపల్లి పంచాయతీ & గ్రామం, సర్వే నం.48, 1వ వార్డు, పాత డి.నం.1/418, కొత్త డి.నం.1/632 వద్దగల ఇప్పుడు ప్రస్తుతం ఉన్న భూమి మరియు మరియు అందులో భవిష్యత్తులో నిర్మించబోయే భవనం యావత్తు, 168 చ.గజాల విస్తీర్ణం గల భూమి మరియు భవనం ఆస్తి కొలతలు: తూర్పు-పశ్చిమం: 10.5 గజాలు లేదా 9.60 మీటర్లు మరియు ఉత్తరం-దక్షిణం: 16 గజాలు లేదా 14.64 మీటర్లు మరియు సరిహద్దులు: తూర్పు: డి సి ఈశ్వరయ్య ఇల్లు, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: దోవ అనుబంధం-1ఎ. మొత్తం సైట్ విస్తీర్ణం: 168 చ.గజాలు. భవనం ప్లింత్ ఏరియా: 33 x 16 అడుగులు లేదా 528 చ.అ. (తిరు బందాలు ఇల్లు)

రిజర్వు ధర: రూ. 25,00,000/-
(రూపాయలు ఇరవై ఐదు లక్షలు మాత్రమే)

షెడ్యూల్-బి: (శ్రీ డి. వెంకటేశులు తండ్రి స్వర్గీయ డి. జూటురప్పకు చెందిన ఆస్తి)
హిందూపూర్ రిజిస్ట్రేషన్ జిల్లా, పెనుకొండ సబ్‌రిజిస్ట్రేషన్ జిల్లా, సోమందేపల్లి గ్రామం, సర్వే నం.31, వద్దగల ఇప్పుడు ప్రస్తుతం ఉన్న ఖాళీ భూమి మరియు అందులో భవిష్యత్తులో నిర్మించబోయే భవనం యావత్తు, మొత్తం విస్తీర్ణం ఎ.2.00 సెంట్లు లేదా 9,680 చ.గజాలు సరిహద్దులు: తూర్పు: వై. నారాయణప్ప భూమి, దక్షిణం: హరిజన గంగమ్మ భూమి, పశ్చిమం: పూజారి రామా నాయక్ భూమి, ఉత్తరం: హరిజన నరసింహప్ప భూమి, అనుబంధం-1ఎ. మొత్తం సైట్ విస్తీర్ణం: ఎ.2.00 సెంట్లు లేదా 9,680 చ.గజాలు. భవనం ప్లింత్ ఏరియా: యూనిట్-1 గ్రౌండ్‌ఫ్లోర్: 6,783 చ.అ; మొదటి అంతస్తు: 6,069 చ.అ; యూనిట్-2 గ్రౌండ్‌ఫ్లోర్: 6,783 చ.అ; గ్రౌండ్‌ఫ్లోర్ ఆఫీస్: 2,001 చ.అ.

రిజర్వు ధర: రూ. 7,67,00,000/-
(రూపాయలు ఏడు కోట్ల అరవై ఏడు లక్షలు మాత్రమే)

షెడ్యూల్-సి: (శ్రీమతి డి. వరలక్ష్మమ్మ భర్త డి. వెంకటేశులుకు చెందిన ఆస్తి)
హిందూపూర్ రిజిస్ట్రేషన్ జిల్లా, పెనుకొండ సబ్‌రిజిస్ట్రేషన్ జిల్లా, సోమందేపల్లి గ్రామం, సర్వే నం.45-1, డోర్ నం.1/663, ధనలక్ష్మి రోడ్డు వద్దగల భూమి మరియు ఇప్పుడు ప్రస్తుతం ఉన్న భవనం మరియు అందులో భవిష్యత్తులో నిర్మించబోయే భవనం యావత్తు, మొత్తం సైట్ విస్తీర్ణం 379.00 చ.గజాలు కొలతలు: ఉత్తరం-దక్షిణం: 96 అ. మరియు తూర్పు నుండి పశ్చిమం: 35 అ. మరియు సరిహద్దులు: తూర్పు: దారి, దక్షిణం: దారి, పశ్చిమం: ఈ ఆస్తికి మరియు డి. ఈశ్వరయ్య ఆస్తికి 3 అడుగుల వెడల్పు దారి, ఉత్తరం: డి. వెంకటేశులు ఇల్లు అనుబంధం-1ఎ. మొత్తం సైట్ విస్తీర్ణం: 3,408 చ.అ. లేదా 379 చ.గజాలు. భవనం ఇల్లు ప్లింత్ ఏరియా: గ్రౌండ్‌ఫ్లోర్: 2,320 చ.అ; గ్రౌండ్ ఫ్లోర్ (పార్కింగ్): 377 చ.అ; మొదటి అంతస్తు: 2.320 చ.అ; రెండవ అంతస్తు: 1.493.5 చ.అ.

రిజర్వు ధర: రూ. 1,72,00,000/-
(రూపాయలు ఒక కోటి డెబ్బై రెండు లక్షలు మాత్రమే)

షెడ్యూల్-డి: (శ్రీమతి డి. వరలక్ష్మమ్మ భర్త డి. వెంకటేశులుకు చెందిన ఆస్తి)
హిందూపూర్ రిజిస్ట్రేషన్ జిల్లా, పెనుకొండ సబ్‌రిజిస్ట్రేషన్ జిల్లా, సోమందేపల్లి గ్రామం, సర్వే నం.48, ధనలక్ష్మి రోడ్డు వద్దగల భూమి మరియు ఇప్పుడు ప్రస్తుతం ఉన్న భవనం మరియు అందులో భవిష్యత్తులో నిర్మించబోయే భవనం యావత్తు, మొత్తం సైట్ విస్తీర్ణం 395.00 చ.గజాలు కొలతలు: ఉత్తరం నుండి దక్షిణం: 49.3 అ. లేదా 15 మీటర్లు మరియు తూర్పు నుండి పశ్చిమం: 72 అ. లేదా 22 మీటర్లు మరియు సరిహద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: రోడ్డు, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: జి. వెంకటస్వామి మరియు కె. అంజినప్ప ఇల్లు అనుబంధం-1ఎ. మొత్తం సైట్ విస్తీర్ణం: 395 చ.గజాలు. భవనం ప్లింత్ ఏరియా: గ్రౌండ్‌ఫ్లోర్: 240.00 మీటర్లు లేదా 2,583.36 చ.అ.

రిజర్వు ధర: రూ. 99,00,000/-
(రూపాయలు తొంభై తొమ్మిది లక్షలు మాత్రమే)

షెడ్యూల్-ఇ: (శ్రీ డి. వెంకటేశులు తండ్రి స్వర్గీయ డి. జూటురప్పకు చెందిన ఆస్తి)
అనంతపూర్ రిజిస్ట్రేషన్ జిల్లా, హిందూపూర్ రిజిస్ట్రేషన్ జిల్లా, పెనుకొండ సబ్‌రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని సోమందేపల్లి గ్రామం, ధనలక్ష్మి రోడ్డు, 1వ వార్డులో ఉన్న ఆస్తి.

సర్వే నం.ఎల్	విస్తీర్ణం
42	1.69లో 176 చ.గజాలు

కొలతలు: తూర్పు నుండి పశ్చిమం: 11 గజాలు లేదా 10.06 మీటర్లు మరియు ఉత్తరం-దక్షిణం: 16 గజాలు లేదా 14.64 మీటర్ల ఖాళీ ప్రదేశం సరిహద్దులు: తూర్పు: డి వెంకటేశులు ఇల్లు, పశ్చిమం: దోవ, ఉత్తరం: చింత లింగాలపల్లి ఆంజనేయులు ఇల్లు, దక్షిణం: దోవ (భూమి మరియు భవనం మరియు అందులో భవిష్యత్తులో నిర్మించబోయే భవనం యావత్తు)

రిజర్వు ధర: రూ. 26,00,000/-
(రూపాయలు ఇరవై ఆరు లక్షలు మాత్రమే)

షెడ్యూల్-ఎఫ్: (శ్రీ డి. అశోక్ కుమార్ తండ్రి డి. వెంకటేశులుకు చెందిన ఆస్తి)
అనంతపూర్ జిల్లా, హిందూపూర్ రిజిస్ట్రేషన్ జిల్లా, పెనుకొండ సబ్‌రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని సోమందేపల్లి గ్రామం, ధనలక్ష్మి రోడ్డు, డి.నం.1/695, 1/696, 1వ వార్డులో ఉన్న ఆస్తి.

సర్వే నం.ఎల్	విస్తీర్ణం
42	1.69లో 192.66 చ.గజాలు

కొలతలు: తూర్పు నుండి పశ్చిమం: 34 అ. లేదా 10.73 మీటర్లు; ఉత్తరం-దక్షిణం: 51 అ. లేదా 15.55 మీటర్ల ఖాళీ ప్రదేశం మరియు అందులో నిర్మించబడిన భవనం, రాఫ్టర్స్ మరియు శ్లాబ్‌తో రూఫ్ కలిగిన తూర్పు వైపు ముఖం కలిగిన ద్వారం. కొలతలు: తూర్పు నుండి పశ్చిమం: 22 అ. లేదా 6.71 మీటర్లు; ఉత్తరం నుండి దక్షిణం: 21 అ. లేదా 6.40 మీటర్లు మరియు విస్తీర్ణం తూర్పు నుండి పశ్చిమం: 19.5 అ. లేదా 6.96 మీటర్లు; ఉత్తరం-దక్షిణం: 12.5 అ. లేదా 3.99 మీటర్లు; ఇంటి సరిహద్దులు: ఆర్సీసి భవనం: 1) 462 చ.అ. 2) 243.75, మొత్తం 705.75 చ.అ. (భవనం వయస్సు 17 సంవత్సరాలు), తూర్పు: రోడ్డు, పశ్చిమం: డి.వెంకటేశులు ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: యాసీన్‌సాబ్ ఇంటి ఆస్తి. పైన తెలిపిన సరిహద్దులలో డి.నం.లు 1/695 & 1/696 (భూమి మరియు భవనం మరియు అందులో భవిష్యత్తులో నిర్మించబోయే భవనం యావత్తు)

రిజర్వు ధర: రూ. 37,00,000/-
(రూపాయలు ముప్పై ఏడు లక్షలు మాత్రమే)

షెడ్యూల్-జి: (శ్రీ డి. అశోక్ కుమార్ తండ్రి డి. వెంకటేశులుకు చెందిన ఆస్తి)
అనంతపూర్ జిల్లా, హిందూపూర్ రిజిస్ట్రేషన్ జిల్లా, పెనుకొండ సబ్‌రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని సోమందేపల్లి గ్రామం, ధనలక్ష్మి రోడ్డు, 1వ వార్డులో ఉన్న ఆస్తి.

బాబు	సర్వే నం. ఎల్	విస్తీర్ణం	చ.గ. ధర
మెట్ట ప్రభుత్వ	48	ఎ. 1-78 పైకి	రూ. 1,400/-

కొలతలు: తూర్పు నుండి పశ్చిమం: 12 గజాలు లేదా 11.00 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం: 9 గజాలు లేదా 8.24 మీటర్లు అనగా 108 చ.గజాల ఖాళీ ప్రదేశం సరిహద్దులు: తూర్పు: యాసీన్‌సాబ్ ఇల్లు, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: డి. వెంకటేశులు ఇల్లు, దక్షిణం: రోడ్డు ఆస్తి (భూమి మరియు భవనం మరియు అందులో భవిష్యత్తులో నిర్మించబోయే భవనం యావత్తు) అనుబంధం-ఎ. మొత్తం సైట్ విస్తీర్ణం: 108 చ.గజాలు, బిల్డింగ్ ప్లింత్ ఏరియా: గ్రౌండ్‌ఫ్లోర్: 650 చ.అ.

రిజర్వు ధర: రూ.25,00,000/-
(రూపాయలు ఇరవై ఐదు లక్షలు మాత్రమే)

రీ-వేలం వివరాలు

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
06-11-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, హిందూపూర్ శాఖ, 1-3-2సి, SVR కాంప్లెక్స్, పెనుకొండ రోడ్డు, హిందూపూర్, అనంతపూర్, ఆంధ్రప్రదేశ్ - 515201, టెలిఫోన్ నం.08556-221223, సెల్ నం.9393919220

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, హిందూపూర్ శాఖ, 1-3-2సి, SVR కాంప్లెక్స్, పెనుకొండ రోడ్డు, హిందూపూర్, అనంతపూర్, ఆంధ్రప్రదేశ్ - 515201 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ [illegible]

ప్రదేశం : కుంబకోణం, తేది : 10.10.2025 అధీకృత అధికారి
నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287. టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్: 0435-2431746, వెబ్‌సైట్: www.cityunionbank.com

మహిళా సమస్యలు పట్టని ప్రభుత్వాలు

ఐద్వా జాతీయ కోశాధికారి పుణ్యవతి

నేటి నుంచి రాష్ట్ర మహాసభలు



మాట్లాడుతున్న ఐద్వా అఖిల భారత కోశాధికారి పుణ్యవతి

అనంతపురం టౌన్, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మహిళల సమస్యలు పట్టడం లేదని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జాతీయ కోశాధికారి పుణ్యవతి విమర్శించారు. ఐద్వా రాష్ట్ర 16వ మహాసభలు అనంతపురం వేదికగా సోమవారం నుంచి ఈనెల 15వ తేదీ వరకు మూడురోజులపాటు జరగనున్నాయి. మహాసభల్లో పాల్గొనేందుకు పుణ్యవతితో పాటు రాష్ట్ర అధ్యక్షురాలు ప్రభావతి, ప్రధాన కార్యదర్శి రమాదేవి అనంతపురం చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని గణేనాయక్ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పుణ్యవతి మాట్లాడుతూ.. స్వాతంత్ర్యానికి ముందు నుంచే ఐద్వా మహిళా హక్కుల గురించి పోరాడుతోందని గుర్తు చేశారు. మహిళల హక్కులకు భంగం కలుగుతున్న అనేక సమస్యలపై రాష్ట్ర మహాసభల్లో చర్చించి, పోరాట కార్యాచరణను రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర కార్యదర్శి రమాదేవి మాట్లాడుతూ.. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీల అమలుపైనా చర్చిస్తామన్నారు. మహాసభల్లో భాగంగా సోమవారం ఉదయం నగరంలో ర్యాలీ నిర్వహిస్తామని, లలితకళాపరిషత్‌లో సభ ఉంటుందని ఐద్వా రాష్ట్ర కోశాధికారి సావిత్రి వెల్లడించారు. అనంతరం నగరంలోని ఎంకేఎం ఫంక్షన్‌హాల్‌లో మూడురోజులపాటు మహాసభలు జరుగుతాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సమస్యలపై కవులు 150 కవితలు, 60 కథలు రాసి పంపారని, వాటన్నింటినీ పుస్తకంగా రూపొందించి మహాసభల్లో ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి చంద్రిక, నాయకురాలు నాగమణి పాల్గొన్నారు.

ఈతకు వెళ్లి విద్యార్థి మృతి



శివకుమార్ (ఫైల్)

బొమ్మనహాళ్, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): ఈత రాకపోయినా నీటిలో దిగిన ఓ విద్యార్థి గల్లంతై మృతి చెందాడు. బొమ్మనహాళ్ మండలంలోని బొల్లనగుడ్డం గ్రామ సమీపంలో హగరి నదిలో విషాదం చోటుచేసుకుంది. స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లిన శివకుమార్ (16) నీటిలో మునిగి మృతి చెందాడు. బొమ్మనహాళ్ ఎస్‌హెచ్‌ఓ కమల్ బాషా తెలిపిన మేరకు.. బొల్లనగుడ్డం గ్రామానికి చెందిన బసమ్మ, రుద్రణ దంపతుల కుమారుడు శివకుమార్ గోవిందవాడ హైస్కుల్‌లో పదో తరగతి చదువుతున్నాడు. మిత్రులు శివ, పూజారి శివ, తిప్పేష్, హర్ష, వన్నూరుస్వామితో కలిసి శనివారం మధ్యాహ్నం గ్రామ సమీపంలోని హగరి నదిలో ఉన్న నీటి కుంటలో ఈతకు వెళ్లాడు. ఈత రాకపోవడంతో రెండుసార్లు స్నేహితులు అతడిని బయటకు తీశారు. అయినా మూడోసారి నీటిలోకి దిగడంతో గల్లంతయ్యాడు. సాయంత్రం ఇంటికి వెళ్లిన స్నేహితులు భయంతో ఎవరికి చెప్పలేదు. రాత్రయినా శివకుమార్ ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. శనివారం అర్ధరాత్రి బొమ్మనహాళ్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి గ్రామంలో విచారించి స్నేహితులను గట్టిగా ప్రశ్నించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. వెంటనే కుంట వద్ద గజ ఈతగాళ్ల సహాయంతో శవాన్ని వెలికితీశారు. కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. ఆదివారం బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌ఓ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి..

గుంతకల్లుటౌన్, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): పట్టణ శివారులోని చెన్నప్ప కొట్టాల రిజర్వాయర్ సమీపంలో శివకుమార్(35) అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. చిప్పగిరి మండలం నంచర్లకు చెందిన శివకుమార్ గుంతకల్లు పట్టణంలోని కూరగాయల మార్కెట్‌లో చాంద్‌బాష అనే ఉల్లిగడ్డల వ్యాపారి వద్ద పనిచేస్తున్నాడు. శనివారం రాత్రి ద్విచక్రవాహనంలో వెళ్తుండగా రిజర్వాయర్ వద్ద అదుపు తప్పి కిందపడడంతో తలకు బలమైన గాయమై మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుడికి 11 సంవత్సరాల క్రితం వివాహమయిందని, అతడి భార్య విడాకులు తీసుకుందని పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కసాపురం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

న్యాయం చేయకపోతే ఆత్మహత్యే శరణ్యం

రూ.18 లక్షలు తీసుకుని మోసగించారని ఆవేదన

డీఎస్పీ కార్యాలయం వద్ద పెట్రోలుతో యువజంట ఆత్మహత్యాయత్నం



డీఎస్పీ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న దంపతులు

అనంతపురం క్రైం, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): తమకు న్యాయం చేయకపోతే ఆత్మహత్య చేసుకుంటామంటూ ఓ యువజంట అనంతపురంలోని డీఎస్పీ కార్యాలయం వద్ద ఆదివారం రాత్రి పెట్రోల్ బాటిల్‌తో హల్‌చల్ చేసింది. సమాచారం అందుకున్న అనంతపురం టూటౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వారిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. కళ్యాణదుర్గం మండలం కుర్లోపల్లికి చెందిన అశోక్ (33), ఆయన భార్య అశ్విని(31) అనంతపురం అర్బన్ డీఎస్పీ కార్యాలయం వద్ద నేలపై పడుకుని ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడతూ... ఐపార్సుపల్లికి చెందిన రామకృష్ణస్వామి అనే వ్యక్తి భరోసా ఇవ్వడంతో తన మామ ఆంజనేయులుకు రూ.18 లక్షలు డబ్బులు ఇచ్చానని తెలిపారు. మూడేళ్ల కిందట డబ్బులు ఇచ్చానని, ఏడాది కిందట తన మామ మరణించాడని వివరించారు. తనకు హామీ ఇచ్చిన రామకృష్ణస్వామి కానీ, తన అత్త కానీ ఇప్పుడు డబ్బులు అడిగితే....పట్టించుకోలేదన్నారు. రూ.5 వడ్డీకి తెచ్చి డబ్బులు ఇచ్చానని, ఇప్పుడు తనకు సంబంధం లేదన్నట్టుగా మాట్లాడుతున్నారని వాపోయారు. రామకృష్ణస్వామి, అంజి, సుదర్శన్, కిష్టప్ప మరికొందరి వల్ల తనకు న్యాయం జరగడం లేదని అన్నారు. తన అత్త కొందరు కానిస్టేబుళ్ల, సీఐకి చెప్పి....తనను బెదిరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు న్యాయం జరగకుంటే చచ్చిపోతానంటూ ఆందోళనకు దిగాడు. పోలీసులు వారించినా వినకుండా తమకు న్యాయం జరగడం లేదంటూ అశోక్, ఆయన భార్య గగ్గోలు పెట్టారు. పోలీస్‌స్టేషన్‌కు వెళదాం... న్యాయం చేస్తామని టూటౌన్ పోలీసులు చెబుతున్నా వినకుండా ఆందోళన చేశారు. తర్వాత డీఎస్పీ కార్యాలయం నుంచి ఎస్పీ కార్యాలయం గేటు వరకూ వెళ్లి.. ఆత్మహత్య చేసుకుంటాం అంటూ పెట్రోల్ బాటిల్ తీసుకోగా...పోలీసులు వారి నుంచి లాక్కున్నారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకుని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

గుంతకల్లు మీదుగా రైళ్ల మళ్లింపు

గుంతకల్లు, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): రైల్వే పనుల కారణంగా వరంగల్లు-విజయవాడ మీదుగా వెళ్లే పలు రైళ్లను గుంతకల్లు-ధర్మవరం సెక్షన్ గుండా మళ్లించనున్నట్లు రైల్వే అధికారులు ఆదివారం ప్రకటనలో తెలిపారు. దానాపూర్-బెంగళూరు సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (నం. 03251) రైలును ఈనెల 13వ తేదీన, దీని తిరుగు ప్రయాణపు రైలు (నం. 03252)ను ఈనెల 15న బాలార్షా, ఖాజీపేట, సికింద్రాబాద్, సూళేహళ్లి వెస్ట్, గుంతకల్లు, ధర్మవరం మీదుగా దారి మళ్లించనున్నట్లు తెలియజేశారు. దానాపూర్-బెంగళూరు సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (నం. 03259) రైలును ఈ నెల 14న, దీని తిరుగు ప్రయాణపు రైలు (నం. 03260) రైలును ఈనెల 16న ఇదే రూటులో మళ్లించి పంపనున్నట్లు వివరించారు.



● ఈ ఫొటోలో ఉన్న చిన్నారి పేరు హర్షిత. గుత్తి మండలం తొండపాడు. నరాల బలహీనత వల్ల నిలబడలేదు. ఆ కుటుంబం అనేక ఇబ్బందులు పడుతోంది. ఇపుడు భవిత కేంద్రంలో అవసరమైన వైద్యసేవలు (ఫిజియోథెరపీ) పొందుతున్నారు. ప్రభుత్వం ఓ ట్రై సైకిల్ ఇచ్చింది. అదే గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోందని బాలిక తల్లి కుళ్లాయమ్మ తెలిపారు.



● ఈ అబ్బాయి పేరు ఈశ్వర్. గుత్తి ఆర్ఎస్‌లో నివాసం ఉంటున్నారు. బుద్ధి మాంద్యుడు. అబ్బాయిని మామూలు మనిషిగా మార్చడానికి ఎంతో ప్రయత్నించామని తండ్రి కృష్ణ అన్నారు. ఆర్థికంగా చితికిపోయినా ఫలితం దక్కలేదు. ఇపుడు సమగ్ర శిక్ష నిర్వహిస్తున్న భవిత కేంద్రానికి అబ్బాయిని తీసుకెళుతున్నారు. అక్కడ ఐఈఆర్టీ ఆధ్వర్యంలో మార్పునకు అవసరమైన ఆటలు ఆడిస్తున్నారు. దీంతో గతంకన్నా కనీసం గుర్తుపడతాడని, చెబితే వింటాడని కృష్ణ తెలిపారు.



● సాయిదీక్షిత్ ఆచారి అనే ఈ అబ్బాయి బుద్ధిమాంద్యతతో పాటు కనీసం కూర్చోవడానికి కూడా ఇబ్బందిపడేవాడని తల్లి రాజేశ్వరి తెలిపారు. అనంతపురంలోని భవిత కేంద్రానికి రెండేళ్లుగా రోజూ తీసుకెళుతున్నామని వివరించారు. ఇపుడు నడవగలుగుతున్నాడని తల్లి ఆనందం వ్యక్తం చేసింది.

చిన్నారుల భవితకు బాటలు

సమగ్రశిక్ష ద్వారా ఉచిత వైద్యం, పరికరాలు

ప్రత్యేక అవసరాల పిల్లలకు వరం.. భవిత కేంద్రాలు

ఏడు ఆటిజం స్కూళ్లు మంజూరు

అనంతపురం విద్య, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): సమగ్రశిక్ష నిర్వహిస్తున్న భవిత కేంద్రాలు ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వరంగా మారాయి. జిల్లాలో వేల సంఖ్యలో వీటి ద్వారా ఉపశమనం పొందుతున్నారు. జిల్లాలోని ప్రతి మండలంలోనూ ఓ భవిత కేంద్రం నిర్వహిస్తున్నారు. ఈ కేంద్రాల్లో 4,186 మంది వివిధ జబ్బులతో బాధపడుతున్న ప్రత్యేక అవసరాలు గల పిల్లలు సేవలు పొందుతున్నారు. ఈ పిల్లలకు సేవలు అందించడంకోసం 61 మంది ఐఈఆర్టీలు, 31 మంది ఆయాలు, 8 మంది ఫిజియోథెరపిస్టులు పనిచేస్తున్నారు. వీరు భవిత కేంద్రాలకు వచ్చే పిల్లలకు అవసరమైన పరికరాలతో సేవలు అందిస్తున్నారు. ప్రధానంగా 21 రకాల వైకల్యాలతో బాధపడుతున్న 18 ఏళ్ల లోపు పిల్లలకు చికిత్సలు అందిస్తున్నారు. ఇందులో పూర్తి అంధత్వం, బహుళవైకల్యం, వినికిడి లోపం, కండరాల బలహీనత, నాడీ వ్యవస్థ లోపం, రక్తహీనత, మరుగుజ్జుతనం, మాట్లాడడంలో లోపం తదితర వాటితో బాధపడుతున్న పిల్లలకు అవసరమైన సేవలు అందిస్తూ సాధారణస్థితికి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నారు.

ఉచితంగా పరికరాలు, సేవలు

భవిత కేంద్రాలలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచితంగా వైద్యసేవలు అందిచడంతో పాటు అవసరమైన పరికరాలు(ఉపకరణాలు) అందిస్తున్నారు. పిల్లలను కేంద్రాలకు తీసుకురావడానికి అవసరమైన ఖర్చులను కూడా ప్రభుత్వమే భరిస్తోంది. రవాణా ఖర్చుగా వారితో పాటు వెంటవచ్చే సహాయకుడికి ఒక్కొక్కరికి దూరాన్ని బట్టి నెలకు రూ.600 నుంచి రూ.1000 వరకు పదినెలలు పాటు చెల్లిస్తున్నారు. జిల్లాలో దాదాపు రూ. 5 కోట్ల వరకు అలవెన్స్‌లకు ప్రభుత్వం ఖర్చుపెడుతోంది. వైద్యసేవలు, పరికరాల కొనుగోలు, మెడికల్ క్యాంపులు నిర్వహణకు భారీగానే ఖర్చు చేస్తోంది.

ఆటిజం పిల్లల కోసం..

ఒంటరిగా ఉండడం, ప్రవర్తన నిలకడగా ఉండకపోవడం, ఒకేరకమైన పనిని లేదా వాతావరనాన్ని ఇష్టపడడం, వస్తువులను నైపుణ్యంతో తిప్పడం, తిరిగే వస్తువులను తదేకంగా చూడడం, ఏ విషయంలోనైనా మార్పును భరించలేకపోవడం వంటి లక్షణాలు ఉంటే ఆటిజం వ్యాధిగా వైద్యులు నిర్ధారిస్తారు. ఇటీవల కాలంలో ఆటిజం బాధిత పిల్లల సంఖ్య పెరగడంతో వారికోసం ప్రత్యేకంగా స్కూళ్ల ఏర్పాటుకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోను ఆటిజం స్కూళ్ల ఏర్పాటుకు విద్యాశాఖ మంత్రి ప్రత్యేక కృషి చేశారు. అందులో అనంత జిల్లాకు ఏడు ఆటిజం పాఠశాలలను మంజూరు చేశారు. ఈ పాఠశాలల ఏర్పాటుకు సమగ్రశిక్ష యంత్రాంగం కసరత్తు చేస్తోంది.

త్వరలో ఏర్పాటు



ఆటిజం బాలుడిని పలకరిస్తున్న సమగ్రశిక్ష ఏపీసీ శైలజ, దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ నారాయణస్వామి

జిల్లాలో ప్రత్యేక అవసరాలుగల పిల్లల కోసం భవిత కేంద్రాల ద్వారా సేవలు అందిస్తున్నాం. ఇప్పటికే ఈ కేంద్రాలలో దాదాపు ఐదు వేల మంది వరకు సేవలు పొందుతున్నారు. ఉచిత చికిత్స, పరికరాలు, రవాణా ఖర్చులు అందిస్తున్నాం. ఇంకా అలాంటి పిల్లలందరిను గుర్తించి సేవలు అందించడం కోసం ప్రతి నియోజకవర్గంలోనూ క్యాంపులు నిర్వహిస్తున్నాం. జిల్లాకు ఏడు ప్రత్యేక ఆటిజం స్కూళ్లు మంజూరయ్యాయి. అనంతపురం, గుంతకల్లు, కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజక వర్గాలలోని పీఎంశ్రీ స్కూళ్లలోనే ఆటిజం పాఠశాలల ఏర్పాటుకు ఆలోచిస్తున్నాం. త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం.

-శైలజ, సమగ్రశిక్ష, ఏపీసీ



ఎమర్జెన్సీలో కిక్కిరిసిన రోగులు



ఎమర్జెన్సీ డాక్టర్ గదికి తాళాలు

అత్యవసర వేళ ఆక్రందనలు..!

(5వ పేజీ తరువాయి)

మారినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. పెద్దాసుపత్రిలో నిత్యం ఇదే తంతు. ప్రాణాలు కాపాడుదామన్న కనీస బాధ్యత ఏ ఒక్క వైద్యుడిలోనూ కనిపించకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ఆదివారం ఆసుపత్రి ఆవరణంలో పలువురు రోగులు పడిన ఇబ్బందులు ఇందుకు నిదర్శనగా నిలుస్తున్నాయి. ఉదయం 9 గంటలకే జిల్లా నలుమూలల నుంచి రోగులు బారులు తీరారు. ఓపీ చీటీల కోసం నానా అవస్థలు పడ్డారు. మరికొందరు అత్యవసర పరిస్థితుల్లో వైద్యుల కోసం గంటల తరబడి వేచిచూసి నిట్టూర్చారు. ఓ వైపు మండుటెండ.. మరోవైపు ఆసుపత్రిలోని సమస్యలతో ఉక్కిరిబిక్కిరయ్యారు. నడవలేని స్థితిలో ఉన్న రోగులకు వీల్‌చైర్ అందించే నాథుడే లేడు. ఉన్న వీల్‌చైర్లు కూడా పని చేయడం లేదు. చేసేది లేక విరిగిన ఆ వీల్‌చైర్లలోనే రోగులను బంధువులు తీసుకెళ్లాల్సిన దుస్థితి కనిపించింది. ఒకటి, రెండు ఫ్లోర్‌లకు వెళ్లాల్సిన రోగుల పరిస్థితి మరీ దారుణం. ఉన్న లిఫ్ట్ దిష్టిబొమ్మలా మారిపోయింది. బీపీ, షుగర్, గుండె సంబంధిత ఈసీజీ యంత్రాలు లేకపోవడంతో రోగుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పాత వాటితోనే పరీక్షలు చేశారు. ఫలితం సరిగ్గా కనబడకపోవడంతో పెద్ద సమస్యగా మారింది. ఇలా ఆదివారం పలువురు రోగులు పెద్దాసుపత్రిలో వైద్యం అందక నరకయాతన అనుభవించారు. గందరగోళ పరిస్థితుల నడుమ పలువురు రోగులు సొమ్మసొల్లిపడిపోయారు. అయ్యా పెద్ద డాక్టర్ ఎప్పుడొస్తారు.. మాకు ఎప్పుడు వైద్యం చేస్తారు... మాకేంటి సామీ ఈ కష్టాలంటూ రోగుల ఆక్రందనలు మిన్నంటాయి.

పొద్దున వస్తే.. సాయంత్రమైంది...



మా అత్త మాబున్నీసాకు షుగర్, బీపీ, ఆయాసం ఉండటంతో పెద్దాసుపత్రికి ఉదయం 9 గంటలకు తీసుకొచ్చాను. ఓపీ చీటీ కోసం గంట.. డాక్టర్ వచ్చి చూసేందుకు రెండు గంటలు, ఈసీజీ చేయించడానికి గంట తిప్పారు. మధ్యాహ్నం స్కానింగ్‌కు రాసిచ్చారు. ఈ పనులన్నీ చేయడానికే సమయం అయిపోయింది. మధ్యాహ్నం అన్నం కూడా తినలేదు. దీంతో మా అత్త ఆయాసంతో మరింత ఇబ్బంది పడింది. స్కానింగ్ అయిన తరువాత డాక్టర్ దగ్గరకెళ్తే వార్డుకు మార్చారు. పొద్దున వస్తే.. సాయంత్రం 5 గంటలకు వార్డుకు పంపారు.

-దౌలా, అనంతపురం

చర్యలు తీసుకుంటాం

ఆసుపత్రిలో అత్యవసర విభాగంలో సమస్యలు ఉన్న మాట వాస్తవమే. వాటిని పరిష్కరించేందుకు వైద్యులు, అధికారులు, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటాం. పనిచేయని యంత్రాలను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదికలు పంపుతాం. ఆసుపత్రికి వచ్చే రోగులు ఇబ్బందులు పడకుండా తగిన ఏర్పాట్లు చేస్తాం.

-డాక్టర్ సుబ్రహ్మణ్యం, సూపరింటెండెంట్, ప్రభుత్వ సర్వజన వైద్యశాల

భర్త ఇంటి ముందు నిరసన

ఇంట్లోకి రానివ్వని కుటుంబ సభ్యులు

మాట వినకుంటే కేసు నమోదు: ఎస్ఐ



భర్త ఇంటి ముందు ఆందోళన చేస్తున్న మౌనిక

సోమందేపల్లి, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): నీవు లేకుండా బతకలేనన్నాడు.. నూరేళ్లు నీతోనే ఉంటా అన్నాడు.. ప్రేమ పేరుతో యువతిని వంచించాడు. పెద్దలు ఒప్పుకోలేదని తప్పుకోబోయాడు. పోలీసులు, పెద్దల సమక్షంలో యువతితో ప్రేమ వివాహం జరిపించారు. ఆ తరువాత ఆమెను పుట్టింట్లో వదిలేసి వెళ్లిపోయాడు. ప్రస్తుతం ఆమె 9 నెలల గర్భవతి అని బంధువులు తెలిపారు. మంచి రోజులు లేవంటూ కాలయాపన చేస్తూ వచ్చాడు. చివరకు బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. చివరికి భర్త ఇంటి ముందు ఆందోళనకు దిగింది. తనకు న్యాయం చేయాలంటూ ప్రాధేయపడుతోంది. మండలంలోని పందిపర్తి గ్రామానికి చెందిన హరి, అదే గ్రామానికి చెందిన మౌనికను ప్రేమ వివాహం చేసుకుని వదిలేశాడు. గర్భవతిని చేసినా తనకెలాంటి సంబంధం లేదని చెప్పడంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. శనివారం పోలీసులు భర్త, తల్లిదండ్రులను స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు. ప్రయోజనం లేకపోడంతో ఆదివారం మౌనిక భర్త ఇంటి ముందు ఆందోళనకు దిగింది. ఈ సందర్భంగా బాధితురాలు మాట్లాడుతూ.. భర్త తల్లి సంపతక్క, తండ్రి ఆంజనేయులు, అన్న నగేష్, వదిన ప్రమీళ తన జీవితంతో ఆడుకుంటున్నారని వాపోయింది. తాను ప్రస్తుతం గర్భవతినని తెలిసినా, కనికరం చూపడంలేదని ఆవేదన వ్యక్తం చేసింది. తనకు న్యాయం చేయాలని లేనిపక్షంలో ఆత్మహత్యే శరణ్యం అంటూ కన్నీటి పర్యంతమయింది. దీనిపై ఎస్ఐ రమేష్‌ను వివరణ కోరగా.. గతంలో కౌన్సెలింగ్ ఇచ్చి పెద్దల సమక్షంలో ప్రేమ వివాహం జరిపించామని తెలిపారు. ప్రస్తుతం భర్త తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చామని వివరించారు. వారి వైఖరి మార్చుకోకపోతే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

నేడు కొత్త టీచర్లు జాయిన్ కావాలి: డీఈఓ

అనంతపురం విద్య, అక్టోబరు12(ఆంధ్రజ్యోతి): ప్లేస్‌మెంట్ ఆర్డర్లు పొందిన కొత్త టీచర్లు సోమవారం కేటాయించిన పాఠశాలల్లో జాయిన్‌కావాలని డీఈఓ ప్రసాద్‌బాబు ఆదివారం ప్రకటనలో తెలిపారు. వారు విధుల్లో చేరిన తర్వాత బదిలీ అయినా రిలీవర్స్ లేక పాత పాఠశాలలోనే పనిచేస్తున్న వారు రిలీవ్ కావాలన్నారు. జాయిన్ అయ్యే కొత్తటీచర్ల సంఖ్య మేరకే రిలీవ్ కావాల్సి ఉంటుందన్నారు. ఈ విషయం సంబంధితమండల విద్యాధికారులు, పాఠశాలల హెచ్‌ఎంలు తెలుసుకుని, ఆ మేరకే జాయినింగ్, రిలీవ్ చేయాలని డీఈఓ ఆదేశాలు జారీ చేశారు.

9 మంది కూలీలకు అస్వస్థత

గుంతకల్లుటౌన్, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): స్థానిక వెస్ట్ గుంతకల్లు రైల్వే స్టేషన్ సమీపంలో మొక్కజొన్న పొలంలో గుళికల మందు చల్లుతూ తొమ్మిది మంది కూలీలు అస్వస్థతకు గురయ్యారు. గుంటూరు జిల్లాకు చెందిన సుబ్బరాయుడు ఐదు సంవత్సరాల నుంచి వెస్ట్ గుంతకల్లు రైల్వే స్టేషన్ సమీపంలో 20 ఎకరాల పొలం కౌలుకు తీసుకుని వివిధ పంటలను సాగు చేస్తున్నాడు. ప్రస్తుతం 20 ఎకరాలలో మొక్క జొన్న సాగుచేశాడు. పట్టణంలోని మహబూబ్ నగర్ కాలనీకి చెందిన 19 మంది కూలీలు ఆదివారం మొక్కజొన్న పంటలో పనిచేసేందుకు వెళ్లారు. ఉదయం భోజనం చేసిన తరువాత కూలీలు మొక్కజొన్న పంటలో పురుగు నివారణకు గుళికల మందు చల్లారు. మందు చల్లిన కొద్దిసేపటికి రామాంజినమ్మ, అశ్విని, శారదమ్మ, చంద్రకళ, సుశీల, లక్ష్మి, వహిదాబేగం, మహాలక్ష్మి, నాగేంద్రమ్మ అనే కూలీలు వాంతులు చేసుకుని కళ్లు తిరిగి కిందపడిపోయారు. గమనించిన తోటి కూలీలు వీరిని ఆటోలో చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వీరి పరిస్థితి నిలకడగానే ఉందని, 24 గంటలు పరిశీలనలో ఉంచాలని వైద్యులు తెలిపారు. ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

ఏఎస్ఓగా రాలేను బాబోయ్..!

- విధుల్లో చేరని నరసింహారెడ్డి

అనంతపురం విద్య, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): సమగ్రశిక్షకు రాను బాబోయ్ అంటూ నరసింహారెడ్డి మారాం చేస్తున్నారట. దాదాపు ఏడాదిగా వివాదాల మధ్య వాయిదాలు పడుతూ రాగా, రెండువారాల క్రితం సమగ్రశిక్ష సెక్టోరల్స్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులను ప్రకటించారు. మొత్తం ఆరు పోస్టులకు గాను ఐఈడీ పోస్టుకు అర్హత కలిగిన అభ్యర్థి లేకపోవడంతో ఆగిపోయింది. మిగిలిన ఐదు పోస్టులకు ఎంపికైన టీచర్లను వెల్లడించారు. అందులో నలుగురు సెక్టోరల్స్ ఆర్డర్లు ఇచ్చిన తక్షణమే జాయిన్ అయ్యారు. ఆ శాఖలో అత్యంత కీలకమైన ఏఎస్ఓ (అసిస్టెంట్ స్టాటికల్ ఆఫీసర్) పోస్టుకు బొమ్మనహాల్ మండలంలో పనిచేస్తున్న ఫిజికల్ సైన్స్ టీచర్ నరసింహారెడ్డి ఎంపికయ్యారు. ఆయన మాత్రం ఇంత వరకు జాయిన్ కాలేదు. అధికారులు, తోటి మిత్రులు అడిగితే తాను జాయిన్ కాను బాబోయ్ అని చెబుతున్నారట. కారణాలు పలు రకాలుగా వినిపిస్తున్నాయి. ఈ పోస్టుకు కంప్యూటర్ పరిజ్ఞానం చాలా అవసరం. ఈయనకు కంప్యూటర్ పరిజ్ఞానం పెద్దగా లేదని, అందుకే జాయిన్ కావడానికి జంకుతున్నాడని చర్చించుకుంటున్నారు. కుటుంబంలో ఒకరికి ఆరోగ్య సమస్య ఉండడంతో జాయిన్ కాలేదని మరికొందరు చెబుతున్నారు. ఇవన్నీ ఆయనకు ముందుగానే తెలుసు. అలాంటపుడు ఎందుకు దరఖాస్తు చేసుకున్నాడని ఇతర టీచర్ల మండిపడుతున్నారు.

గ్రేడ్-1 కార్యదర్శులకు శుభవార్త

డిప్యూటీ ఎంపీడీఓలుగా పలువురికి ఉద్యోగోన్నతి

అనంతపురం న్యూటౌన్, అక్టోబరు12(ఆంధ్రజ్యోతి): ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న గ్రేడ్-1 కార్యదర్శులకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎట్టకేలకు వారికి ఉద్యోగోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పలువురు గ్రేడ్-1 కార్యదర్శులతోపాటు వీడీఓ(విలేజ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్) కేటగిరి కింద ఇద్దరికి, డీపీఓ కార్యాలయం ప్యానల్ నుంచి మరో సీనియర్ అసిస్టెంట్‌కు డిప్యూటీ ఎంపీడీఓలుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ శనివారం రాత్రి పంచాయతీరాజ్ కమిషనర్ క్రిష్ణతేజ ఉత్తర్వులు జారీ చేశారు.

ఉద్యోగి పేరు	ప్రస్తుత స్థానం	కేటాయించిన జిల్లా
అశోక్ కుమార్	ఆకుతోటపల్లి	అనంతపురం
గోపాల్	పామిడి	అనంతపురం
రమణ	బొమ్మనహాల్	అనంతపురం
చంద్రశేఖర్	సీకే పల్లి	అనంతపురం
శ్రీనివాసరెడ్డి	కొత్తచెరువు	శ్రీసత్యసాయి
ప్రవీణ్‌కుమార్	నారాయణపురం	శ్రీసత్యసాయి
ముత్యాలరెడ్డి	గార్లదిన్నె	శ్రీసత్యసాయి
ప్రేమ్‌కుమార్	రాప్తాడు	శ్రీసత్యసాయి
అబ్దుల్ మునాఫ్	కళసముద్రం	శ్రీసత్యసాయి
సాదిక్ అలీ	బుక్కపట్నం	శ్రీసత్యసాయి
సుధాకర్ కుమార్	అమరాపురం	శ్రీసత్యసాయి
బాబురావు	రొళ్ల	శ్రీసత్యసాయి
వెంకటేశ్వరప్రసాద్	కణేకల్లు	శ్రీసత్యసాయి
మనోహర్	డీపీఓ కార్యాలయం	శ్రీసత్యసాయి
ఎంఎల్ఎస్ ప్రసాద్	గుత్తి	అన్నమయ్య
ఎర్రిస్వామి	పాల్తూరు	శ్రీసత్యసాయి

ఉద్యోగోన్నతి పొందిన వారికి ఆ జిల్లాలో మండలాలు కేటాయిస్తారు. ఉమ్మడి జిల్లాలో ఖాళీలు ఇలా ఉన్నాయి.. అనంతపురం జిల్లాలో తాడిపత్రి, బెళుగుప్ప, బ్రహ్మసముద్రం, రాప్తాడు స్థానాలు ఖాళీలుగా ఉన్నాయి. శ్రీసత్యసాయి జిల్లాలో రామగిరి, రొద్దం, మడకశిర, రొళ్ల, అమరాపురం, పెనుకొండ, లేపాక్షి, చిలమత్తూరు, గోరంట్ల, కొత్తచెరువు, నల్లచెరువు, కదిరి, తలుపులకు సంబంధించి ప్రస్తుతం ఇన్‌చార్జి డిప్యూటీ ఎంపీడీఓలతోనే కాలం నెట్టుకొస్తున్నారు. వీటిలో నూతనంగా బ్రహ్మసముద్రం ఎంపీడీఓగా పనిచేస్తున్న మాధవికి ఎంపీడీఓగా ఉద్యోగోన్నతి రావడంతో ఆ స్థానం ఖాళీ అయింది. పెనుకొండ డిప్యూటీ ఎంపీడీఓ కమలాబాయి, నల్లచెరువు డిప్యూటీ ఎంపీడీఓ శకుంతల, రాప్తాడు డిప్యూటీ ఎంపీడీఓ ఆనంద్‌ప్రసాద్‌కు ఎంపీడీఓగా ఉద్యోగోన్నతి రావడంతో ఖాళీ అయ్యాయి. దీంతో ఆ స్థానాల్లో సైతం నూతనంగా ఉద్యోగోన్నతి పొందిన వారితో భర్తీ చేయనున్నారు.

చందనలో చోరీ

- 3.5 తులాల బంగారం, 10 తులాల వెండి, రూ.8వేలు నగదు అపహరణ

యాడికి, అక్టోబరు12(ఆంధ్రజ్యోతి): మండలంలోని చందన గ్రామంలో దొంగలు చెలరేగిపోయారు. తాళం వేసి ఉన్న ఇంటిలో చొరబడి 3.5 తులాల బంగారు నగలు, 10 తులాల వెండి, రూ.8 వేల నగదు చోరీ చేసిన సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. చందన గ్రామానికి చెందిన కంబగౌని ఆనంద్ అనే వ్యక్తి ఆర్టీసీలో కండక్టర్‌గా పనిచేస్తున్నాడు. రెండురోజుల క్రితం విధులకు వెళ్లాడు. ఆయన భార్య, కుమారుడు ఇంటికి తాళంవేసి వేరే గ్రామానికి వెళ్లారు. శనివారం రాత్రి విధులు ముగిసిన తర్వాత ఇంటికి వచ్చిన ఆనంద్ తాళం తెరచి ఉండడం గమనించాడు. ఇంటి లోపల బీరువా తెరచి ఉండడం, అందులో బంగారు, వెండి, నగదు లేకపోవడంతో భార్యకు ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. ఆమె ఇంటికి వచ్చి పరిశీలించగా చోరీ జరిగినట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఇంటికి వెళ్లి పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

బంగారం కొనబడును



మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్‌క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్‌డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ.సంప్ర:7382114647

AJA- 246749

గాయత్రి జ్యోతిష్యం

పండిట్ ఎస్.వి.శాస్త్రిగారు 50సం॥లుగా ఆంధ్ర, కర్నాటకలో ప్రసిద్ధి చెందినారు. విద్య, స్త్రీ పురుష ప్రేమ, లగ్నం, సంతానం, స్త్రీ పురుష వశీకరణ, వ్యాపార ఆర్థిక కుటుంబ సమస్యలకు సంప్ర:9440532926

AJA-Sathish

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

నేడు పెద్దమ్మకు బోనాలు


పెద్దమ్మ అమ్మవారు

బుక్కరాయసముద్రం, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో ఆరాధ్య దైవమైన పెద్దమ్మ అమ్మవారికి సోమవారం గ్రామస్థులు పెద్దఎత్తున బోనాలు సమర్పించనున్నారు. స్థానిక పెద్ద మ్మ ఆలయం 7వ వార్షికోత్స వం సందర్భంగా గ్రామంలో ని ప్రతి ఇంటి నుంచి బోనాలు అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఇందుకోసం ఆలయ కమిటీ సభ్యులు భారీ ఏర్పాట్లు చేశారు. వేలాది మంది మహిళలు బోనాలు సమర్పిస్తుండడంతో ఆలయం వద్ద ఎలాంటి అసౌకర్యాలు గురికాకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా ఆలయం వద్ద పెద్దఎత్తున అన్నదానం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు.

ఆదాయం రూ.3.37లక్షలు

అనంతపురంరూరల్, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): నగరంలోని వ్యవసాయ మార్కెట్‌లో జరిగిన పశువుల సంతతో మార్కెట్‌కు రూ.3,37,090 ఆదాయం వచ్చిందని మార్కెట్ ఎంపిక శ్రేణి కార్యదర్శి రాఘవేంద్రకుమార్ ఆదివారం తెలిపారు. శనివారం జరిగిన గొర్రెలు, మేకల సంత ద్వారా రూ.2,11,090లు, ఆదివారం జరిగిన ఎనుములు, ఎద్దులు, ఆవుల సంత ద్వారా రూ.1,26,000ల ఆదాయం మార్కెట్ కు వచ్చినట్లు చెప్పారు.

టమోటా కిలో రూ.18

అనంతపురం రూరల్, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): కక్కలపల్లి టమోటా మార్కెట్‌లో ఆదివారం కిలో టామోటాలు గరిష్ఠంగా రూ.18తో అమ్ముడుపోయినట్లు రాప్తాడు మార్కెట్ యార్డు కార్యదర్శి రూప్‌కుమార్ తెలిపారు. అదేవిధంగా కనిష్ఠంగా రూ.8, సరసరిగా రూ.14తో విక్రయాలు జరిగాయన్నారు. మార్కెట్‌కు 2700 టన్నుల టమోటాలు వచ్చినట్లు పేర్కొన్నారు.

పరీక్షకు 281 మంది హాజరు

అనంతపురం ప్రెస్‌క్లబ్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): తపాలా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దీన్ దయాళ్ స్పర్శ యోజన పరీక్షకు విద్యార్థుల నుంచి స్పందన లభించింది. నగరంలోని విశ్వభారతి ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో ఆదివారం నిర్వహించిన పరీక్షను తపాలాశాఖ సూపరింటెండెంట్ అమర్నాథ్ పరిశీలించారు. జిల్లావ్యాప్తంగా 348 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారని, ఇందులో పరీక్షకు 281 మంది హాజరు కాగా... 67 మంది గైర్హాజరయ్యారని ఆయన తెలిపారు.

లింగంనాయుడు ఏకగ్రీవ ఎన్నిక

అనంతపురం క్లాక్‌టవర్, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): స్థానిక హౌసింగ్ బోర్డులోని రాజీవ్ చిల్డ్రన్స్ పార్కు అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా చీర్ల లింగంనాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజీవ్‌చిల్డ్రన్స్ పార్కులో ఆదివారం వాకర్స్, స్థానికులు, నాయకులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు నగరంలోనే అతిపెద్ద పార్కుగా ఉన్న ఈ రాజీవ్‌చిల్డ్రన్స్ పార్కును అభివృద్ధి చేసి, నగరవాసులకు ఆహ్లాదం, ఆరోగ్యం అందించేందుకు సంస్థాగతంగా కమిటీని ఏర్పాటు చేయాలని తీర్మానించారు. అనుకున్నదే తడువుగా హౌసింగ్‌బోర్డుకు చెందిన చీర్ల లింగంనాయుడిని అధ్యక్షుడుగా, మారాల తిరుమలరెడ్డిని గౌరవాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారిని స్థానికుల పూలమాలలు, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఏపీ రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్‌సీ పరమేష్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్యచౌదరి, మాజీ కార్పొరేటర్ సరిపూటి రమణ, పంచాయతీసెక్రటరీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వర్ల శంకర్, టీడీపీ నాయకులు సింగవరం రవి, మరూరు గోపాల్, నాగరాజు, బీజేపీ జిల్లా కార్యదర్శి నాగేంద్రబాబు, విశ్వనాథ్‌రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

అనంతపురం క్లాక్‌టవర్, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ టేబుల్‌టెన్నిస్ పోటీలకు జిల్లా క్రీడాకారులు ఎంపికయ్యారు. నగరానికి చెందిన రాయ్ అకాడమీ క్రీడాకారులు 9మందిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఆదివారం ఎంపిక చేశారు. అండర్-14 బాలికల విభాగంలోని ఈషా సంజన, ప్రవల్లిక, క్షిప్ర, అండర్-17లో హాసిని ఎంపికయ్యారు. అలాగే అండర్-14 బాలురలో అశ్రిత్, ఆదిత్య, విశ్వనాథ్ ఎంపికయ్యారు.

కర్ణాటక మద్యం పట్టివేత.. ముగ్గురి అరెస్టు


స్వాధీనం చేసుకున్న మద్యంతో పోలీసులు

అనంతపురం క్రైం, అక్టోబరు12(ఆంధ్రజ్యోతి): కర్ణాటక నుంచి మద్యాన్ని అక్రమంగా తీసుకొచ్చి విక్రయించేందుకు తరలిస్తుండగా ఎక్సైజ్ పోలీసులు పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు, అనంతపురం ఎక్సైజ్ స్టేషన్ పోలీసులు ఆదివారం మధ్యాహ్నం స్థానిక మూడో రోడ్డులోని జీఆర్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ ఎదుట తనిఖీలు చేపట్టారు. అందులో కారులో తరలుతున్న కర్ణాటక మద్యం పట్టుబడింది. 30 బాక్సుల్లో ఉన్న 2880 బాటిళ్ల(90 ఎంఎల్) ఉన్న 30 బాక్సులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే కారును, తరలిస్తున్న వారి సెల్‌ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. తరలిస్తున్న వారు స్థానిక లెనిన్ నగర్‌కు చెందిన వెంకటపతి, ఆర్టీసీ బస్టాండ్ ఏరియాకు చెందిన నాగేంద్ర, బాగేపల్లికి చెందిన కిశోర్‌గా గుర్తించి అరెస్టు చేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ రామ్మోహన్‌రెడ్డి, సీఐలు సత్యనారాయణ, జయనాథ్, ఎస్ఐ జయసింహ పాల్గొన్నారు.


గుంతలతో నిండిన కల్లుమడి-తరిమెల రోడ్డు


దెబ్బతిన్న శింగనమల-రాచేపల్లి రోడ్డు

అధ్వానంగా గ్రామీణ రోడ్లు

- అడుగడునా పెద్దఎత్తున గుంతలు
- ప్రయాణించాలంటే జంకుతున్న వాహనదారులు, ప్రయాణికులు

శింగనమల, అక్టోబరు12(ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు గుంతలు పడి అధ్వానంగా మారాయి. గత వైసీపీ ప్రభుత్వంలో కనీసం ప్యాచ్ వర్కులు కూడా చేపట్టలేదు. దీంతో అడుగడునా పెద్దఎత్తున గుంతలు ఏర్పడ్డాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఆ రోడ్లు మరింత దెబ్బతిన్నాయి. దీంతో ప్రయాణించాలంటే నరకంగా ఉందని వాహనదారులు, ప్రయాణికులు వాపోతున్నారు. ఈ గుంతల వల్ల తరుచూ ఎక్కడో ఒక చోట రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.

లోలూరు క్రాస్ నుంచి మదిరేపల్లి వరకు 8 కిలోమీటర్ల మేర రోడ్డు ఉంది. ఇది మదరేపల్లి నుంచి జములదిన్నె కొట్టాల వరకు నాలుగు కిమీటర్ల మేర గుంతలతో నిండి ఉంది. ఇక కల్లూరు క్రాస్ నుంచి తరిమెల రాచేపల్లి వరకు ఉన్న రోడ్డు పరిస్థితి అలాగే ఉంది. కంకర తేలి, గుంతలు పడి అధ్వానంగా ఉంది. దాదాపు 20 కిలోమీటర్ల వరకు ఇదే పరిస్థితి. అలాగే కల్లుమడి నుంచి గుమ్మేపల్లి వైపు వెళ్లే రోడ్డు 12 కిలోమీటర్ల మేర గుంతలయమంగా ఉంది. ఇక శింగనమల నుంచి రాచేపల్లికి వెళ్లే 17 కిలోమీటర్లు రోడ్డు గోవిందరాయునిపేట నుంచి ఈస్టునరసాపురం వరకు అధ్వానంగా ఉంది. నాయనపల్లి క్రాస్ నుంచి ఉల్లికల్లు వరకు వెళ్లే రోడ్డుది కూడా ఇదే దుస్థితి. ఇలా మండల వ్యాప్తంగా పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు పరిస్థితి దారుణంగా ఉన్నాయి. వీటి వల్ల తాము ఎంతో ఇబ్బంది పడుతున్నామని, వర్షం వస్తే పరిస్థితి మరింత దారుణంగా ఉంటోందని ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు గ్రామీణ రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని, మరీ అధ్వానంగా ఉన్నచోట కొత్త రోడ్డు ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.


నాయనపల్లి క్రాస్-ఉల్లికల్లు రోడ్డు దుస్థితి

ప్రతిపాదనలు పంపాం..

మండలంలో పంచాయతీరాజ్ రోడ్డు పనులకు ఉన్నతాధికారులు ప్రతిపాదనలు అడిగారు. అధ్వానంగా ఉన్న రోడ్లను గుర్తించి.. నిధులకు ప్రతిపాదనలు పంపాము.

-భాస్కర్, ఎంపీడీఓ



ప్రతిజ్ఞ చేస్తున్న ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ నాయకులు..

ప్రకృతిని కాపాడుకుందాం

- ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి
- ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో నాయకులు

అనంతపురం క్లాక్‌టవర్, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): ప్రకృతిని కాపాడుకుందామని, ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములవుదామని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) నాయకులు పిలుపునిచ్చారు. ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ధి ఉత్సవాలను స్థానిక కోవూర్‌నగర్‌లో గల విద్యారణ్య పాఠశాల ఆవరణలో ఆదివారం నిర్వహించారు. ఇందులో ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా కార్య నిర్వాహకుడు నీలకంఠ మాట్లాడుతూ.. ప్రతి పౌరుడు బాధ్యతలను గుర్తెరిగి దేశం, ధర్మం కోసం పాటుపడాలన్నారు. ఐక్యతతోనే ఏదైనా సాధించగలమన్నారు. కాలుష్యాన్ని నివారించి, ప్రకృతిని కాపాడడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వదేశీ నినాదంతో ప్రతి ఇంట్లో ప్రతినిత్యం ఉపయోగించే వస్తువులను మనదేశంలో తయారయ్యే వాటికి ప్రాధాన్యత ఇవ్వాలని, స్థానికులు పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహించాలని కోరారు. ఎంతో సుదీర్ఘ చరిత్ర కలిగిన ఆర్‌ఎస్‌ఎస్‌తో అనేకమంది మహానుభావులకు అనుబంధం ఉందని, సుమారు 40దేశాల్లో కార్యకలాపాలు సాగుతున్నాయని తెలిపారు. దేశవ్యాప్తంగా డిసెంబరులో హిందూసమ్మేళనం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కులభేదం వీడి హిందువులంతా బంధువులుగా కలిసిమెలిసి ఉండాలని, ప్రతి గ్రామానికి హిందూధర్మరక్షణను విస్తరింపజేయాలని కోరారు. అనంతరం ఈ మేరకు అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా ప్రతినిధి శేషాంజనేయులు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాపు రామచంద్రారెడ్డి, కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, నాయకులు ఈశ్వర్‌ప్రసాద్, నాగరాజు, ఆనంద్, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ శ్రేయస్సుకు ఆర్‌ఎస్‌ఎస్ కృషి: బీజేపీ

రామగిరి: సమాజ శ్రేయస్సు కోసం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) కృషి చేస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేశ్ పేర్కొన్నారు. మండలంలోని పేరూరులో గల కొల్లాపురమ్మ ఆలయం వద ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ధి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఇందులో బీజేపీ జిల్లా అధ్యక్షుడి పాల్గొని మాట్లాడారు. ఆర్‌ఎస్‌ఎస్ దేశంలో చేస్తున్న అనేక సేవా కార్యక్రమాల గురించి తెలియజేశారు. సమాజ శ్రేయస్సు కోసం ఆర్‌ఎస్‌ఎస్ ఎంతో కృషి చేస్తోందని అన్నారు. సమాజంలో కులవ్యవస్థను పోగొట్టాలన్నారు. కుటుంబ విలువలు నానాటికి తగ్గిపోతున్నాయని, వాటిని కాపాడుకోవాలని అన్నారు. స్వదేశీ వస్తువులనే వాడి దేశాన్ని ముందుకు తీసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని సూచించారు.

ఇద్దరు విద్యార్థుల అదృశ్యం

పోలీసులకు ఫిర్యాదు

చెన్నేకొత్తపల్లి, అక్టోబరు12(ఆంధ్రజ్యోతి): మండలంలోని మేడాపురం గ్రామంలో ఇద్దరు విద్యార్థులు అదృశ్యమయ్యారు. పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మోహన్‌రాజు కుమారుడు నాగ వర్ధన్, సూరి కుమారుడు తరుణ్ స్థానిక ప్రాథమిక పాఠశాలలో 5వతరగతి చదువుతున్నారు. వీరిద్దరు గత శనివారం ఉదయం ఇంటి నుంచి వెళ్లిపోయారు. దీంతో వారి తల్లిదండ్రులు గాలింపు చేపట్టారు. బంధువులు, తెలిసిన వారి ఇళ్ల వద్ద గాలించినా పిల్లల ఆచూకీ తెలియలేదు. దీంతో నాగవర్ధన్ తండ్రి మోహన్‌రాజు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆ ఫిర్యాదు మేరకు పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేశారు. ఆ ఇద్దరు పిల్లలను హాస్టల్లో చేర్పుతామని తల్లిదండ్రులు చెప్పడంతో వారి ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం. కాగా గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి ఆదివారం చిత్తూరు జిల్లా పీలేరు రైల్వేస్టేషన్‌లో ఆ ఇద్దరు విద్యార్థులు కంటపడినట్టు తెలిసింది. ఆ వ్యక్తి వారి తల్లిదండ్రులకు ఫోన్ చేసి విషయం చెప్పగా వారు వారుపీలేరుకు వెళ్లి పిల్లల కోసం గాలిస్తున్నట్టు తెలిసింది.

రైల్వే ప్రయాణికుల భద్రతకు ప్రత్యేక చర్యలు

- ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌రావు

అనంతపురం న్యూటౌన్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): రైల్వే ప్రయాణికుల భద్రత పట్ల ప్రత్యేక నిఘా ఉంచి తగిన చర్యలు చేపడుతున్నట్లు ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌రావు పేర్కొన్నారు. అనంతపురం రైల్వే స్టేషన్ ఆవరణలోని ఆర్పీఎఫ్ స్టేషన్‌లో గల తమ చాంబర్‌లో ఆదివారం ఆయన రైల్వే ప్రయాణికుల భద్రతపై పలు విషయాలను వెల్లడించారు. రద్దీ సమయంలో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆర్పీఎఫ్, జీఆర్పీఎఫ్ పోలీసులు సంయుక్తంగా ప్రయాణికుల భద్రతపై ప్రత్యేక నిఘా ఉంచుతున్నారన్నారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానం చేర్చడానికి తమ వంతు చర్యలు చేపడుతున్నామన్నారు. వీధి ఆవులు పట్టాలపైకి రాకుండా, ఎల్‌సీ గేట్ల వద్ద తగిన జాగ్రత్తలు చేపట్టేలా చూస్తున్నామన్నారు. రైల్వే స్టేషన్లలో ఎప్పటికప్పుడు ప్రయాణికులను అప్రమత్తం చేస్తూ ప్యాసింజర్ అనౌన్స్‌మెంట్ సిస్టం ద్వారా తగిన సూచనలు చేస్తున్నామన్నారు. ప్రయాణికులు ప్రయాణ సమయంలో పరిచయం లేని వారు తినుబండారాలు ఇస్తే స్వీకరించవద్దు తెలిపారు. అనుమానితుల నుంచి ఇబ్బందిగా ఉన్నట్లు అయితే రైల్వే పోలీసులకు సమాచారం అందిస్తే తగిన భద్రత కల్పిస్తామని సూచించారు.


సుధాకర్‌రావు

తేజస్వినికి అభినందనలు


తేజస్వినికి పుష్పగుచ్ఛం అందిస్తున్న మురళీకృష్ణ

అనంతపురం క్లాక్‌టవర్, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): ఆర్చరీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలిగా ఎన్నికైన హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రెండో కుమార్తె తేజస్వినిని జిల్లా సభ్యులు కలిసి అభినందించారు. విశాఖపట్నంలో ఆదివారం ఏపీ రాష్ట్ర ఆర్చరీ అసోసియేషన్ వారు సమావేశం నిర్వహించి అధ్యక్షురాలిగా తేజస్వినిని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. అనంతరం ఆమెను ఆర్చరీ అసోసియేషన్ అనంత ఉమ్మడి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మురళీకృష్ణ, శివకుమార్, లలిని, కోచ్‌లు షెక్షావలి, రాహుల్ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ప్రాచీన క్రీడ అయిన ఆర్చరీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య హర్షం


వర్ల శంకర్

అనంతపురం న్యూటౌన్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ కార్యదర్శుల గ్రేడ్స్ రీ గ్రూపింగ్‌పై పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య హర్షం వ్యక్తం చేస్తున్నట్లు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు వర్ల శంకర్ ఆదివారం పేర్కొన్నారు. రాష్ట్ర కేబినెట్‌లో పంచాయతీ కార్యదర్శుల గ్రేడ్స్ రీ గ్రూపింగ్ ఆమోదం పొందడానికి కృషి చేసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ కృష్ణతేజ, ఆ శాఖ ఓఎస్‌డీ వెంకటకృష్ణకు సమాఖ్య తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. పంచాయితీ కార్యదర్శులు ఎన్నో రోజులుగా వేచి చూస్తున్న కల నేరవేరిందన్నారు. ఇందుకు కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటామని పేర్కొన్నారు.

ఈ క్రాప్ నమోదు పరిశీలన

రామగిరి, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి):మండలంలోని నసనకోట గ్రామంలో వ్యవసాయశాఖ ఏడీఏ లక్ష్మానాయక్ ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఈ క్రాప్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ నెల 26లోగా పంట సాగు చేసిన ప్రతి రైతు ఈ క్రాప్ నమోదు చేయించాలని సూచించారు. అలాగే కంది పంటకు వస్తున్న తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సాంస్కృతికోత్సవాలకు తరలిరండి

అనంతపురం టౌన్, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శతజయంతిని పురస్కరించుకుని ఎన్టీఆర్ ఇంటర్నేషనల్ ఆర్ట్స్ అకాడమీ, నటరాజ ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన జిల్లా కేంద్రంలోని ఆఫీసర్స్ క్లబ్‌లో సాంస్కృతికోత్సవాలు జరగనున్నాయని, ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని టీడీపీ అనంతపురం పార్లమెంట్ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు బెస్త నారాయణస్వామి ఆదివారం ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పద్మశ్రీ ఘంటసాల, ఎస్పీ బాలు పాటల సంగీత విభావరితోపాటు సంప్రదాయ నృత్యప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అభిమానులు, ప్రజలు విరివిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ప్రధాని సభను విజయవంతం చేయండి


మాట్లాడుతున్న నటేష్ చౌదరి

అనంతపురం క్రైం, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్రమోదీ కర్నూలు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, బనగానపల్లి నియోజకవర్గ పరిశీలకుడు నటేష్ చౌదరి పిలుపునిచ్చారు. సభ విజయవంతం కోసం బనగానపల్లిలో ఆదివారం ఆర్ అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, ఇతర కూటమి నేతలు కలిసి సమావేశం నిర్వహించారు. ఇందులో నటేష్ చౌదరి మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన నేపథ్యంలో కూటమి నేతలు ఐక్యంగా ముందుకు కదలాలన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.

ఐదుకల్లు సదాశివన్‌కు ఘన నివాళి


ఐదుకల్లు సదాశివన్‌కు నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

అనంతపురం విద్య, అక్టోబరు12(ఆంధ్రజ్యోతి): కమ్యూనిస్టు నాయకుడు ఐదుకల్లు సదాసవన్ వర్ధంతిని నగరంలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా సదాశివన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జగదీష్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు జాఫర్, జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి మాట్లాడుతూ సమాజంలో మార్పు కోసం పనిచేసిన గొప్ప వ్యక్తి సదాశివన్ అని కొనియాడారు. బ్రిటీష్‌వారికి వ్యతిరేకంగా పోరాడినవారిలో సదాశివన్ ఒకరని గుర్తుచేశారు. ఆయన ఆశయ సాధనకు అందరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున, రాజారెడ్డి, కేశవరెడ్డి, న్యాయవాది వేణుగోపాల్, శ్రీరాములు, లింగమయ్య, భాగ్యమ్మ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మర్తాడు రోడ్డుకు మహర్దశ

- నిర్మాణానికి రూ. 25 లక్షల నిధులు మంజూరు
- త్వరలోనే ప్రారంభం కానున్న పనులు


గుంతమయంగా ఉన్న మర్తాడు-కోటంక రోడ్డు

గార్లదిన్నె, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): ఎన్నో ఏళ్ల నుంచి గుంతలతో దర్శనమిస్తున్న మర్తాడు రోడ్డుకు ఎట్టకేలకు మహర్దశ కలిగింది. మండలకేంద్రం నుంచి మర్తాడు మీదుగా కోటంక గ్రామానికి వెళ్లే ఈ రహదారి 10 కిలోమీటర్లు ఉంది. అందులో కొన్నేళ్ల నుంచి భారీగా గుంతలు దర్శనమిస్తున్నాయి. ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు, వాహనదారులు నరకయాతన పడుతున్నారు. రోడ్డుకు మ రమ్మతులు చేయాలని సంబంధిత అధికారుల కు అయా గ్రామస్తులతోపాటు టీడీపీ, కమ్యూనిస్టు పార్టీల నాయకులు పలుమార్లు విన్నవించారు. అయితే ఎట్టకేలకు అధికారులు ప్రస్తుతానికి సుమారు 600 మీటర్లు మేర రోడ్డును నిర్మాణం చేసేందుకు దాదాపు రూ.25 లక్షల జడ్పీ నిధులను మంజూరు చేశారు. త్వరలోనే మిగిలిన రోడ్డు నిర్మాణం కూడా చేస్తామని చెబుతున్నారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

త్వరలోనే నిర్మాణం..

గార్లదిన్నె నుంచి కోటంక వరకు రోడ్డు నిర్మాణం చేయాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, ఏడీసీసీబీ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, మర్తాడు, కోటంక గ్రామస్థులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. అయితే 600 మీటర్లకు పైగా రోడ్డు నిర్మాణం చేసేందుకు జడ్పీ నిధు లు రూ. 25 లక్షలు కేటాయించడం జరిగింది. త్వరలోనే టెండర్లు పూర్తి చేసి టీ కన్వెన్షన్ హాల్ నుంచి యల్లమ్మ ఆలయం వరకు రోడ్డు నిర్మాణం చేసేందుకు చర్యలు చేపడుతున్నాం. త్వరలోనే మిగిలిన రోడ్డు నిర్మాణం చేసేందుకు కూడా ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపుతాం.

-శ్రీనివాసులు, పీఆర్ జేఈ



న్యూస్ బాక్స్

బస్ షెల్టర్ల ఏర్పాటుకు స్థల పరిశీలన



ఆస్పత్రి వద్ద స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపీ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు

గుత్తి, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): గుత్తి, గుత్తిఆర్ఎస్‌లలో ప్రజా సౌకర్యార్థం బస్ షెల్టర్ల ఏర్పాటుకు ఆదివారం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ స్థలాలను పరిశీలించారు. గుత్తి మీదుగా పత్తికొండ, ఆదోని, మంత్రాలయం వైపు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం గుత్తిఆర్ఎస్‌లో, పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలో బస్ షెల్టర్లు ఏర్పాటు చేసేందుకు స్థల పరిశీలన చేశారు. టీడీపీ నాయకులు పిన్నెలికృష్ణయ్య, శ్రీకాంత్‌చౌదరి, జయరాం, లాలు, శేఖర్ పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ కలయిక



అప్పటి అధ్యాపకులతో పూర్వ విద్యార్థులు

రాయదుర్గంరూరల్, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): కేటీఎస్ డిగ్రీ కళాశాలలో 2003-06 బ్యాచ్ డిగ్రీ చదువుకున్న విద్యార్థులు ఆదివారం తమ ఉపాధ్యాయులతో కలిసి ఆత్మీయ కలయిక నిర్వహించారు. బ్యాచ్ జ్ఞాపకార్థం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాన్ని ఉపాధ్యాయుల చేతుల మీదుగా ఆవిష్కరింప చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గురువులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. విద్యార్థులంతా కలిసి పాత జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ ప్రస్తుత పరిస్థితులను ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు. అధ్యాపకులు కోటేశ్వరరావు, భీమరెడ్డి, బాబు, మాధురి, ఎర్రిస్వామి, రామాంజనేయులు, విద్యార్థులు షేక్‌గౌస్, ఇక్బాల్, రఘు, కేతన్న, భీమన్న, నాగలక్ష్మి, జయలక్ష్మి, భారతి, భాగ్యలక్ష్మి, వరలక్ష్మి పాల్గొన్నారు.



అప్పటి ఉపాధ్యాయులతో 2012-13 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు

పెద్దవడుగూరు, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2012-2013 సంవత్సరంలో పదోతరగతి చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అప్పటి గురువులను ఘనంగా సన్మానించారు. పాఠశాలలో తాము చదివిన తరగతి గదులను పరిశీలించి గత స్మృతులను నెమరువేసుకున్నారు.

ఘనంగా విజయదశమి వేడుకలు

కుందుర్పి, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాలలో భాగంలో ఆదివారం విజయ దశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వక్త నరేష్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ 1925 సెప్టెంబరు 27న స్థాపించిన ఆర్ఎస్ఎస్ సంస్థ ప్రారంభ ప్రేరణ, హిందూ సమాజాన్ని ఏకం చేయడం, వ్యక్తిత్వ శిక్షణ అందించడం, హిందూ క్రమశిక్షణను పెంపొందించుకోవాలన్నారు. ఆదినారాయణ, గంగాధర, శివశంకర్, వెంకటేష్, కిష్టప్ప, శ్రీవేద బాలు, ట్రెండ్స్ శివ, మీసేవ గురు, వీరేష్, మంజు యాదవ్ పాల్గొన్నారు.

పర్యాటక కేంద్రంగా పశుపతినాథ ఆలయం

● విప్ కాలవ శ్రీనివాసులు

రాయదుర్గంరూరల్, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): ప్రపంచంలోనే అతి పురాతన రెండో ఆలయంగా పేరొందిన పశుపతినాథ ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు అన్నారు. ఆదివారం మండలంలోని చదంగొల్లలదొడ్డి గ్రామ సమీపంలో వెలసిన పశుపతినాథ ఆలయాన్ని శృంగేరి విరూపాక్ష మఠం జగద్గురు శంకరాచార్య శ్రీవిద్యన్ నరసింహమహాస్వామితో పాటు విప్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం సామీజీ ఆలయ చరిత్రను తెలుసుకున్నారు. అతిపురాతనమైన ఆలయంలో గతంలో గుప్తనిధుల కోసం విగ్రహాలను ధ్వంసం చేసిన విషయాన్ని స్వామీజీకి వివరించారు. అనంతరం ఆలయాన్ని నూతనంగా నిర్మాణం, నూతన విగ్రహ ఏర్పాటు చేసే విషయంపై చర్చించారు. ఎమ్మెల్యే దృఢసంకల్పంతో ఆలయాన్ని నూతనంగా నిర్మించడంతో పాటు విగ్రహ ప్రతిష్ఠ చేపట్టడాన్ని స్వామీజీ స్వాగతించారు. మండల కన్వీనర్ హనుమంతు, సర్పంచ్ మల్లేశప్ప, నాయకులు కాటా వెంకటేశులు, పొట్ల రవి, చంద్రశేఖర్‌నాయుడు, సోమశేఖర, వీరేష్ స్వామి, తిమ్మారెడ్డి, ఓబయ్య, రామస్వామి, డీలర్ నాగప్ప, హనుమంతు పాల్గొన్నారు.



విగ్రహాన్ని పరిశీలిస్తున్న శృంగేరి విరూపాక్ష మఠం స్వామి, విప్ కాలవ

భూపోరాట యోధుడు సదాశివన్



సదాశివన్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న సీపీఐ నాయకులు

కళ్యాణదుర్గంరూరల్, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): భూ పోరాటయోధుడు ఐదుకల్లు సదాశివన్ అని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, సహాయ కార్యదర్శి నరసింహులు అన్నారు. సదాశివన్ 37వ వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. పట్టణ సహాయ కార్యదర్శి బుడేన్, తిమ్మప్ప, మారుతి, పవన్, మోహన్, జగదీష్ పాల్గొన్నారు.

తాడిపత్రి, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని గన్నెవారిపల్లి పంచాయతీ అన్నపూర్ణమ్మ కాలనీలో ఆదివారం ఐదుకల్లు సదాశివన్ 37వ వర్ధంతిని సీపీఐ నాయకులు ఘనంగా నిర్వహించారు. సదాశివన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రంగయ్య మాట్లాడుతూ సదాశివన్ సేవలు చిరస్మరణీయమని అన్నారు. నాగరంగయ్య, వీటీ రామాంజనేయులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ట్రాన్స్‌కో ఏడీ మృతి



వెంకట సుబ్బయ్య (ఫైల్)

కళ్యాణదుర్గం, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏడీగా విధులు నిర్వహిస్తున్న వెంకటసుబ్బయ్య(55) గుండెపోటుతో ఆదివారం మృతి చెందినట్లు సిబ్బంది తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరి 7న ఏడీగా ఆయన బాధ్యతలు చేపట్టారు. స్వగ్రామమైన కడపకు ఆయన వెళ్లగా, ఆయనకు అక్కడ ఛాతిలో నొప్పి రావడంతో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. వెంకటసుబ్బయ్యకు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

అండగా ఉంటాం: ఎమ్మెల్యే

గుండెపోటుతో మృతి చెందిన ఏడీ వెంకటసుబ్బయ్య కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. ఆదివారం ఆయన పేరుతో పత్రికా ప్రకటనను విడుదల చేశారు. మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతుడి కుమారుడు బాలాజీతో ఎమ్మెల్యే ఫోన్లో వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, తిరుపతి సీఎండీ సంతోష్‌రావుతో ఫోన్లో మాట్లాడి జరిగిన విషయంపై వారికి వివరించారు.

మద్యం దుకాణాల తనిఖీ

కణేకల్లు, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): కణేకల్లు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఉన్న పలు మద్యం దుకాణాలను ఎక్సైజ్ సీఐ ఉమాబాయి ఆదివారం తనిఖీ చేశారు. రాష్ట్రంలోని కంబళ్లపల్లి వద్ద నకిలీ మద్యం బయటకు రావడంతో ప్రభుత్వం ఈ విషయంపై తనిఖీలకు ఆదేశించింది. బొమ్మనహాళ్ మండలంలోని మద్యం షాపులను ఆమె పరిశీలించారు.

ద్విచక్రవాహనాల ఢీ.. నలుగురికి గాయాలు

వజ్రకరూరు(ఉరవకొండ), అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్యాపిలి సమీపం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో నలుగురు గాయపడ్డారు. డీహీరేహాల్ మండలం మల్లికేతుకు చెందిన ఉపేంద్రరెడ్డి, నటరాజ్, రాగులపాడులో బంధువుల ఇంటికి వెళ్లి ఉరవకొండ వైపు వస్తుండగా ప్యాపిలికి చెందిన వంశీ, విజయ్ స్వగ్రామానికి వెళ్తున్న సమయంలో ఎదురెదురుగా ఢీకొన్నారు. గాయపడిన నలుగురిని చికిత్స నిమిత్తం ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాదంపై వైద్య సిబ్బంది పోలీసులకు సమాచారమందించారు.

మూడు టిప్పర్ల సీజ్

డీ.హీరేహాళ్, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): అనుమతులు లేకుండా క్వారీల నుంచి కంకర తరలిస్తున్న మూడు టిప్పర్లను మైన్స్ అండ్ జియాలజీ అధికారులు సీజ్ చేశారు. ఆదివారం మూడు టిప్పర్లలో తెల్లకంకరను లోడ్ చేసుకొని బళ్లారి, బెంగుళూరు హైవేలో రాంపురం వైపు నుంచి బళ్లారి వైపు వస్తున్న తరుణంలో చెక్‌పోస్ట్ వద్ద వాహనాలను ఆపి పర్మిట్లను తనిఖీ చేయగా వాటికి పర్మిట్లు లేవని గుర్తించారు. వెంటనే అనంతపురం మైన్స్ అండ్ జియాలజీ అధికారులకు విషయం తెలియజేయగా వాటిని సీజ్ చేయడానికి ఉత్తర్వులు జారీ చేసినట్లు ఏఎంఆర్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. సీజ్ చేసిన వాహనాలను పోలీసులకు అప్ప చెప్పినట్లు తెలిపారు.

జూదరుల అరెస్ట్

తాడిపత్రి, అక్టోబరు12(ఆంధ్రజ్యోతి): మండలంలోని చిన్నపొలమడ గ్రామ సమీపం ముళ్లపొదల్లో ఆదివారం పేకాట ఆడుతున్నారని సమాచారం అందడంతో అడిషనల్ ఎస్పీ రోహిత్‌కుమార్‌చౌదరి స్పెషల్‌బ్రాంచ్ టీం ఆధ్వర్యంలో దాడులు నిర్వహించినట్లు రూరల్ సీఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు. దాడుల్లో నలుగురిని అరెస్ట్‌చేసి వారివద్ద నుంచి రూ.8,370 స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదుచేసినట్లు తెలిపారు.

యల్లనూరు(ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్లాగుండ్ల గ్రామసమీపంలోని చిత్రావతినదిలో పేకాట ఆడుతున్న వారి నుంచి 11మో టార్‌సైకిళ్లు, రూ.82వేలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు. చిత్రావతినదిలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో శనివారం సాయంత్రం సిబ్బందితో కలిసి దాడి చేశామన్నారు. దాడి సమయంలో పదిమందిని పట్టుకోగా మిగిలిన ముగ్గురు పారిపోయారన్నారు. వీరందరిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

టీడీపీ కార్యకర్తలపై దాడి

యల్లనూరు, అక్టోబరు12(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన ఎర్రప్ప గారి ఓబులేసు, నాగేంద్రలపై దాడి జరిగినట్లు మండల కన్వీనర్ రామాంజనేయులు తెలిపారు. పాతపేటకు చెందిన అంజన్‌నారాయణ నాగేంద్రకు డబ్బు బాకీ ఉన్నాడు. ఈ విషయంలో నాగేంద్ర అంజన్ నారాయణ ఇంటివద్దకు వెళ్లి డబ్బు అడుగుతుండగా అంజన్ నారాయణతోపాటు మరికొంతమంది నాగేంద్ర మరియు ఓబులేసులపై దాడి చేయడంతో ఇద్దరికి తలకు తీవ్రమైన రక్తగాయాలయ్యాయి. వీరిద్దరిని వెంటనే యల్లనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి అక్కడి నుంచి తాడిపత్రికి తీసుకువెళ్లారు.

ఆత్మహత్యే శరణ్యం..

● అగ్రిగోల్డ్ ఏజెంట్ ఎర్రిస్వామి ఆవేదన

● వీడియో విడుదల



ఎర్రిస్వామి

కణేకల్లు, అక్టోబరు12(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వాలు మారినా నా పరిస్థితి మారడం లేదని కణేకల్లుకు చెందిన అగ్రిగోల్డ్ ఏజెంట్ ఎర్రిస్వామి వాపోయాడు. ఆదివారం రాత్రి తన పోరాటంపై ఒక విడియో విడుదల చేశారు. తన బంధువుల, స్నేహితులు, కణేకల్లు ప్రజల దగ్గర చీటీలు వేయించి దాదాపు రూ.32 లక్షలు వరకు కంపెనీకి జమ చేశానని, అగ్రిగోల్డ్ అవినీతి బహిర్గతం కావడంతో ఆ డబ్బు అందక ప్రజలు తనపై తిరగబడితే డబ్బులు తిరిగి ఇవ్వలేని పరిస్థితిలో తనకున్న ఆస్తులను అమ్మి కొంత చెల్లించినట్లు పేర్కొన్నాడు. కానీ మిగతా వారంతా ప్రతి రోజు ఇంటి దగ్గరికి వచ్చి గొడవలు చేయడంతో ఆ వేధింపులు తట్టుకోలేక తన భార్య, పిల్లలు కూడా వదిలిపోయారని వాపోయాడు. చీటీ కట్టిన వాళ్లతో జరిగిన గొడవలో తన తల్లి కిందపడి కొద్దిరోజులకి మృతి చెందిందని, దీంతో తీవ్రంగా కుంగిపోయానని ఆవేదన వ్యక్తంచేశాడు. దీనిపై మంత్రులు లోకేశ్, అచ్చెన్నాయుడును కలిసి సమస్య వివరించినా ఇప్పటి వరకు ఎటువంటి పరిష్కారం లభించలేదన్నాడు. నాకు న్యాయం జరగకపోతే ఆత్మహత్యే శరణ్యమని ప్రభుత్వానికి విన్నవించాడు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

విడపనకల్లు, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): మండలంలో మాళాపురం విద్యుత్ సబ్ స్టేషన్‌లో అధికారులు ట్రాన్స్ ఫార్మర్‌ను ఆదివారం ఏర్పాటు చేయించారు. గతంలోని 5ఎంవీఏ ట్రాన్స్ ఫార్మర్ ఉండటంతో రైతులకు ఇబ్బందిగా ఉండేది. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి విద్యుత్ సమస్యను మండల రైతులు, టీడీపీ నాయకులు తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మంత్రి విడపనకల్లు, పాల్తూరు రెండు సబ్ స్టేషన్లకు నూతన ట్రాన్స్‌ఫార్మర్లు ఒక్కొక్కటి 8ఎంవీఏ సామర్థ్యం గల వాటిని మంజూరు చేయించారు. రైతులకు ఇంకో 30 సంవత్సరాలు విద్యుత్ సమస్యలు లేకుండా రెండు సబ్ స్టేషన్లలోను నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. మండల కన్వీనర్ బీడీ చిన్న మారయ్య, దేవేంద్ర, భీమలింగప్ప, సినిమా రామాంజనేయులు, హనుమంతు, నాగరాజు, విజయ్‌శెట్టి, పరమేషప్ప, రాజు, తిప్పారెడ్డి పాల్గొన్నారు.

అరాచకాలు చేసి... నేడు నీతులా?

● మాజీ ఎమ్మెల్యేపై టీడీపీ నాయకుల ధ్వజం



విలేకరులతో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

కూడేరు, అక్టోబరు 12, (ఆంధ్రజ్యోతి): 'వైసీపీ పాలనలో పోలీసులను అడ్డుపెట్టుకొని అమాయకులపై కేసులు పెట్టి వేధించింది నిజం కాదా? నేడు సుద్దపూస మాటలు మాట్లాడతావా' అని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డిపై టీడీపీ నాయకులు ధ్వజమెత్తారు. ఆదివారం కూడేరులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో టీడీపీ మండల నాయకుడు మురళి మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఎటువంటి పదవులు లేని విశ్వేశ్వరరెడ్డి, కుమారుడు ప్రణయ్‌కుమార్ రెడ్డి నియోజకవర్గంలో ఎన్నో అరాచకాలు చేసిన ఘటనలు గుర్తుకు రాలేదాని ప్రశ్నించారు. కమ్మూరు గ్రామ పొలంలో ఓ మహిళకు చెందిన భూమిని కొట్టేయడానికి నకిలీ ఆధార్ కార్డు సృష్టించిన కేసులో అమాయకులను కేసుల్లో ఇరికించింది నీ కుమారుడు కాదా అని మండిపడ్డారు. చిన్నారి పుట్టిన రోజు పోలీస్ స్టేషన్‌లో కేక్ కట్ చేస్తే సీఐ రాజు టీడీపీ తొత్తు అంటూ రాజకీయం చేస్తూన్నావే, నాడు ఇదే పోలీసుల సమక్షంలో కొడుకు పుట్టిన రోజు కేక్ కట్‌చేసి సంబరాలు ఎలా చేసుకుంటావని పోస్టర్లు చూపిస్తూ విశ్వేశ్వరరెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యం పయ్యావుల శ్రీనివాసులు పేరు తలుచుకోనిదే విశ్వేశ్వరరెడ్డికి నిద్ర పట్టడం ఎద్దేవా చేశారు. సర్పంచు లలితమ్మ, విజయభాస్కర్‌గౌడు, ప్రసాద్, శివమ్మ, బొమ్మయ్య, బాట వెంకటేశులు, జయరాం, హనుమంతు, లక్ష్మన్న, అంకె ఎర్రిస్వామి. నరేస్, చింతలనాయుడు, కమ్మూరు ఎర్రిస్వామి, చంద్ర, వడ్డేరాజు, మరుట్లరవి, శ్రీరాములు, చంద్రబాబు నాయుడు, పరందామ, రామంజి, వెంకటప్పనాయుడు, ఈశ్వరయ్య, ముట్టాల అక్కులప్ప, ముని, ఎర్రిస్వామి, శ్రీధర్, నాగేంద్ర, సత్యమయ్య, వడ్డే తిమ్మ, సుధాకర్, నన్న, వెంకటేశ్ పాల్గొన్నారు.







